18 వ వసంతంలోకి
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
చిత్తూరు | తిరుపతి
శనివారం | 29 మార్చి 2025 | పేజీలు 10

బీసీల సంక్షేమానికి
# జ్యోతిరావు పూలే సేవలు చిరస్మరణీయం

**ప్రభుత్వ ఏర్పాటుకు సహకరించిన బీసీలకు ఋణపడి ఉన్నాం**
**సర్వాంగ సుందరంగా నిర్మాణం పూర్తయిన బీసీ భవన్**
**రాష్ట్ర రవాణా శాఖ మంత్రి, జిల్లా ఇన్చార్జి మంత్రి రాంప్రసాద్ రెడ్డి**

**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బిసిల అభివృద్ధికి ప్రత్యేక చొరవ చూపుతూ ముందుండి నడిపిస్తున్నారని రవాణాశాఖ మంత్రి, జిల్లా ఇంచార్జ్ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ పేర్కొన్నారు. శుక్రవారం చిత్తూరులో మహాత్మా జ్యోతి రావు పూలే బిసి భవన్‌లో రూ.53 లక్షలతో నిర్మించిన అదనపు వసతి గృహాలను ఇంచార్జ్ మంత్రి జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, చిత్తూరు శాసన సభ్యులు గురజాల జగన్ మోహన్‌లతో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహావిష్కరణ చేసి విభిన్న ప్రతిభా వంతులైన బాల బాలికలకు ముఖ్య అతిథుల చేతుల మీదుగా సహాయక ఉపకరణాల పంపిణీ చేశారు. మంత్రి మాట్లాడుతూ దేశంలో బీసీల సంక్షేమానికి మహాత్మా జ్యోతిరావు పూలే చేసిన సేవలు చిరస్మరణీయ మని, వారి సేవలను నిరంతరం స్మరించుకోవాలని తెలి పారు. రాష్ట్రంలో ఎన్డిఏ కూటమి ప్రభుత్వ ఏర్పాటుకు బీసీలు తమ వంతు పాత్ర పోషించారని, వారికి ప్రభు త్వం ఎల్లప్పుడూ ఋణపడి ఉంటుందన్నారు. బిసి అంటే బ్యాక్‌వార్డ్ క్లాస్‌గా కాకుండా బ్యాక్‌బోన్ క్లాస్‌గా భావించి వారి అభివృద్ధిని ప్రభుత్వం ఎన్నడూ విస్మరించదన్నారు. నాలుగు సార్లు ముఖ్యమంత్రిగా పని చేసిన నారా చంద్ర బాబు నాయుడు చిత్తూరు జిల్లా వాసి కావడం మన అదృష్టమన్నారు. ముఖ్యమంత్రి రాష్ట్రంలో బిసిల అభి వృద్ధికి బృహత్తర కార్యక్రమాలను చేపట్టుటకు సిద్ధంగా ఉన్నారని, ఇందులో భాగంగా రాష్ట్రంలో మరే జిల్లాలో లేని విధంగా గతంలో నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో 2017లో మంజూరైన

మిగతా 2లో




## హంస వాహనంపై కోదండరాముడి అభయం



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి కోదండ రామ స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా రెండో రోజు శుక్ర వారం రాత్రి 7గంటల నుండి హంసవాహనంపై శ్రీరామ చంద్రమూర్తి భక్తులకు అభయమిచ్చారు. గజరాజులు ముందు కదులుతుండగా, భక్తజన బృందాలు చెక్కభజన లు, కోలాటాలతో స్వామివారిని కీర్తిస్తుండగా, మంగళ వాయిద్యాల నడుమ స్వామివారి వాహనసేవ కోలాహ లంగా జరిగింది. భక్తులు అడుగడుగునా కర్పూర హార తులు సమర్పించి స్వామివారిని దర్శించుకున్నారు. ఆత్మా నాత్మ వివేకం కలవానికి భగవదనుగ్రహం సంపూర్ణంగా కలుగుతుంది. హంస వాహనంలోని పరమార్థం ఇదే. హంసలో పాలను, నీళ్లను వేరుచేసే సామర్థ్యం ఉంది. భక్తులలో అహంభావం తొలగించి

మిగతా 8లో

మహిళా, శిశుసంక్షేమ శాఖ అనుబంధ శాఖల సమన్వయంతో
# మంచి ఫలితాలు సాధించవచ్చు

**తల్లులకు బిడ్డలకు కౌమార యువతకి మమకారం, వాత్సల్యంతో మహిళా శిశు సంక్షేమ శాఖ సేవలు అందించాలి**
**ఎ.సూర్యకుమారి, రాష్ట్ర కార్యదర్శి మహిళా శిశు సంక్షేమ శాఖ, విభిన్న ప్రతిభావంతులు, సీనియర్ సిటిజన్స్ శాఖ**
**ప్రజలకు అందించే ముఖ్యమైన సేవలలో మహిళా శిశు సంక్షేమ శాఖ సేవలు ఉన్నతమైనవి**
**జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్**

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** మహిళా శిశు సంక్షేమ శాఖ ద్వారా అందిస్తున్న సేవలను తల్లుల కు బిడ్డలకు కౌమార యువతకి మమకారం వాత్సల్యంతో అందించా లని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మహిళా శిశుసంక్షేమశాఖ కార్యదర్శి ఎ.సూర్య కుమారి పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం స్థానిక కలెక్టరేట్ సమావేశ మందిరంలో రాష్ట్రసెక్రెటరీ, మహిళా శిశు సంక్షేమ శాఖ వారు జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్‌తో కలిసి జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ, విభిన్న ప్రతిభా వంతులు, సీనియర్ సిటిజన్స్‌శాఖ తదితర స్టేక్ హోల్డర్లతో సమీక్ష సమావేశం నిర్వహించి దిశా నిర్దేశం చేశారు. రాష్ట్ర కార్యదర్శి మాట్లాడుతూ మహిళా శిశుసంక్షేమ శాఖ ద్వారా సేవలు పొందుతున్న తల్లీబిడ్డలు, కౌమార యువత పట్ల మమ కారం, వాత్సల్యం చూపించాలన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో మహిళలు, బాలింతలు, శిశు వులకు అమలు చేస్తున్న పలు పథకాలపై వారు సమీక్షిం చారు. ఆమె మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాలలో తాగు నీటి సౌకర్యం, విద్యుత్ సౌకర్యం, టాయిలెట్ల నిర్వహణలో వంద శాతం ఫలితాలు సాధించాలన్నారు. అదేవిధంగా వర్షపు నీటి సంరక్షణకు సోక్ పిట్లకు చర్యలు తీసుకోవా లన్నారు. కేంద్ర ప్రభుత్వం గుర్తించిన సుపోషిత్ పంచా యతీలలో నిబంధనలకు అనుగుణంగా అన్ని సదుపా యాలు కల్పిస్తే ఆయా పంచాయతీలకు గుర్తింపుతో పాటు లక్ష రూపాయల పారితోషకం వస్తుందన్నారు. అదేవిధం గా పుట్టిన ప్రతి బిడ్డ ఉండాల్సిన ఎత్తుకు తగిన బరువు ఉండేలా చూడాల్సిన బాధ్యత శాఖలోని వివిధ స్థాయి ఉద్యోగులపై ఉందన్నారు. గర్భస్థ మహిళలకు నిర్దేశించిన పోషకాహారాన్ని క్రమం తప్పకుండా అందించాలన్నారు. అదేవిధంగా టీనేజ్ ప్రెగ్నెన్సీలను




మిగతా 2లో

## నారావారిపల్లిలో పాడి పశువుల ఎద క్రమబద్ధీకరణపై అవగాహన

**ముఖ్యఅతిథిగా చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని**

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** మండలంలోని నారావారిపల్లెలో క్లస్టర్ ఏరియా నందు పాడి పశువులలో ఎద క్రమబద్ధీకరణ పథకము అమలు గురించి పాడి రైతులకు అవగాహన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే పులివర్తి నాని పాల్గొన్నారు. పశుసంవర్ధక శాఖ అధికారు లు ఎమ్మెల్యేకు శాలువాతో సత్కరించి పుష్ప గుచ్ఛం అందజేశారు. పాడి పశువులలో ఎద క్రమబద్ధీకరణ పథకము అమలు గురించి పాడి రైతులకు పశుసంవర్ధక శాఖ అధికారులు మాట్లాడుతూ ఆరోగ్యకరమైన పశువులతో అధిక పాల ఉత్పత్తితో అధిక ఆదాయం లభిస్తుందని, పశువులకు ఏదైనా సమస్యలు ఉంటే వాటిని పరీక్షలు చేసి ఉచిత టీకాలు, మెరుగైన కృత్రిమ గర్భ ధారణ, సబ్సిడీ పైపశువులకు మేత, ఆహార పదార్థాల పంపిణీలతో పాటు మెరుగైన వైద్యం అందించడం జరుగుతుందనితెలిపారు. రైతులు ఈ పథకాలను సద్వినియోగం చేసుకొని, పాలఉత్పత్తి పెంచుకోవాలని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పాడి రైతుల అభివృద్ధికి, పాల ఉత్పత్తి పెంపుకు పాడి పశువుల ఎద క్రమబద్ధీకరణ (బ్రీడింగ్) పథకం ఎంతో కీలకమని ఎమ్మెల్యే పులివర్తి నాని అన్నారు. పాడి పరిశ్రమ అభివృద్ధికి ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటోందని, ఈ పథకాలను రైతులు సమర్థంగా ఉపయోగించుకోవాలని సూచించారు. పాలఉత్పత్తిని మెరుగుపరిచే ఈపథకంతో రైతులకు ఆర్థికంగా లాభం కలుగుతుందని ఆయన అన్నారు. రంగంపేట నుంచి భీమ వరం వరకు 103 గోకులం షెడ్ల ఏర్పాటు కు 2 కోట్ల 26 లక్షలు శాంక్షన్ చేసినట్లు, 55 ఆవుల లోన్లకు గాను 75 లక్షలు శాంక్షన్ చేసినట్లు, పశువులకు వాటర్ స్టోరేజ్ కొరకు తొట్టెలు 22 లక్షల 50 వేల రూపాయలతో నిర్మాణం పూర్తి చేయనున్న ట్లు, పశుబీమా పథకం ద్వారా 1,124 పశువులకు 3కోట్ల 37లక్షల 20వేల రూపాయలతో పశు నష్ట బీమా పథకం ద్వారా పశువులకు ఇన్సూరెన్స్ చేయించ డం జరిగిందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలని, రాష్ట్ర ప్రభుత్వం రైతుల అభివృద్ధి కోసం అనేక సంక్షేమ పథకాలు తీసుకొచ్చిందని, రైతులకు ఉచితంగా లభించే పశువైద్య సేవలు, కృత్రిమ గర్భధారణ, పోషకాహార పథకాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నా రు. కార్యక్రమానికి పశుసంవర్ధక శాఖ అధికారులు




మిగతా 2లో



## చిన్నశేష వాహనంపై కోదండరాముడి విహారం

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి కోదండరామస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా రెండో రోజు శుక్ర వారం ఉదయం 8గంటలకు చిన్నశేష వాహ నంపై కోదండరాముడు విహరించి భక్తులను ఆశీర్వదించారు. గజరాజులు ముందు కదు లుతుండగా, భక్తజన బృందాలు చెక్కభజన లు, కోలాటాలతో స్వామివారిని కీర్తిస్తుండగా, మంగళవాయిద్యాల నడుమ స్వామివారి వాహనసేవ కోలాహలంగా జరిగింది. భక్తు లు అడుగడుగునా కర్పూర

మిగతా 2లో



**రంజాన్ వేళలు**

| | |
|---|---|
| ఇఫ్తార్ | : 6.26 (శనివారం) |
| సెహరి | : 4.55 (ఆదివారం) |

## నారావారిపల్లిలో పాడి పశువుల ఎద క్రమబద్ధీకరణపై అవగాహన

(మొదటిపేజీ తరువాయి)



ఎంపీడీఓ, ఎంఆర్ఓ, రైతులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, స్థానికులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లక్ష్మీగిరి నాయుడు,డి ఎం హెచ్ ఓ డాక్టర్ ఏ. రవికుమార్, డాక్టర్ వంశీ,డాక్టర్ ఉమామహేశ్వర్, జూనియర్ వెటర్నరీ ఆఫీసర్ వెంకట ముని, తహశీల్దార్ శివరామ సుబ్బయ్య, ఎంపీడీవో వెంకటరత్నం నాయుడు, టిడిపి నాయకులు రమేష్ రెడ్డి, ప్రవీణ్ కుమార్ రాయల్, శానంభట్ల తులసి రెడ్డి, దేవిలాల్, నిరంజన్ నాయుడు, శానం బట్ల సురేష్ రెడ్డి, రాజులు గారి వినోద్ కుమార్ రెడ్డి, మునిరత్నం రాయల్, రాజా రాయల్, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి కే.వెంకట ముని, బిజెపి రాష్ట్ర నాయకుడు సుబ్రహ్మణ్యం యాదవ్, చైతన్య, నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## చిన్నశేష వాహనంపై కోదండరాముడి విహారం



(మొదటిపేజీ తరువాయి)

హారతులు సమర్పించి స్వామి వారిని దర్శించుకున్నారు కైవల్య జ్ఞాన ప్రాప్తిలో కుండలినీశక్తి జాగృతం అత్యంత ఉత్కృష్ఠమైనది. ఈ కుండలినీశక్తి సాధారణంగా సర్పరూపంలో ఉంటుంది. భగవంతునిలో ఐక్యం కావడానికి అవసరమైన కుండలినీ శక్తి జాగృతాన్ని ప్రబోధించేదే చిన్నశేష వాహనం.అనంతరం ఉదయం 10.30 నుండి 11.30 గంటల వరకు కల్యాణ మండపంలో శ్రీసీతా లక్ష్మణ సమేత కోదండరామస్వామివారి ఉత్సవర్లకు శాస్త్రోక్తంగా స్నపన తిరుమంజనం నిర్వహించారు. ఇందులో పాలు, పెరుగు, తేనె, పసుపు, చందనం, కొబ్బరినీళ్లతో అభిషేకం చేశారు. వాహనసేవలో తిరుమల చిన్నజీయర్ స్వామి, ఆలయ డెప్యూటీ ఈఓ నాగరత్న, ఏఈఓ రవి, సూపరిం టెండెంట్ మునిశంకరన్ , టెంపుల్ ఇన్‌స్పెక్టర్ సురేష్, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



## వెంకీ చికెన్ గ్రూప్ దాతలకు ఎమ్మెల్యే సత్కారం

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వరాలయం లీకేజీ నివారణ పనులు నిర్వహించిన వెంకీ చికెన్ గ్రూప్ సభ్యులను ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి అభినందించి ఘనంగా సత్కరించారు. ఆధునిక టెక్నాలజీ వినియోగించి లీకేజీ నివారణ పనులను ఐదు కోట్ల రూపాయలు వెచ్చించి నిర్వహించిన వెంకీ గ్రూప్ ద్రాతత్వం ఎనలేనిదని ఎమ్మెల్యే కొనియాడారు. దాతలకు గోల్డ్ కార్డు మంజూరు చేసి ఎప్పుడైనా వారు దర్శించుకునేలా ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. శ్రీకాళహస్తీశ్వర ఆలయం పైభాగంలో ఏర్పడిన లీకేజీలు నివారణకు ముందుకు వచ్చి ఐదు కోట్ల రూపాయలు తమ సొంత నిధులు వెచ్చించి పనులు నిర్వహించిన పూణేకి చెందిన వెంకీ గ్రూప్ సభ్యులను ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి అభినందించారు. వెంకీ గ్రూప్ సభ్యులను కలుసుకుని పనులు పూర్తి చేసినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తిరుపతి, చెన్నై ఐఐటి నిపుణుల సహకారంతో వెంకీ గ్రూప్ ప్రత్యేక చొరవతో సొంత నిధులు వెచ్చించి దాతలుగా పనులు పూర్తి చేయడం వారి ద్రాతృత్వానికి నిదర్శనమన్నారు. వెంకీ గ్రూపుకు చెందిన ఏజీఎం విశాల్ , కంపెనీ రిటైర్డ్ ఏఎస్ఓ జామ్ వాల్ ను ఆలయ మర్యాదలతో ఘనంగా సత్కరించి స్వామి చిత్రపటాన్ని ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి బహూకరించారు. కూటమి తరపున దాతలకు ధన్యవాదాలు తెలిపారు. గ్రూప్ ప్రతినిధి జామ్ వాల్ మాట్లాడుతూ తమకు అందరూ సహకరించారని అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. స్వామి వారు తమ కల్పించిన మహా భాగ్యంగా భావించే పనులు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఈ మురళీధర్ రెడ్డి, డిఈ శ్రీనివాసులు, ఏఈ కిషోర్ పాల్గొన్నారు.



## ఏప్రిల్‌లో గోవిందరాజస్వామివారి విశేష ఉత్సవాలు

**తిరుపతి బ్యూరో,మేజర్ న్యూస్:** తిరుపతి గోవిందరాజస్వామి ఆలయంలో ఏప్రిల్ నెలలో పలు విశేష ఉత్సవాలు జరుగనున్నాయి. ఏప్రిల్ 3న రోహిణి నక్షత్రం సందర్భంగా సాయంత్రం 6 గంటలకు రుక్మిణి, సత్యభామ సమేత శ్రీపార్థసారథిస్వామి వారు మాడ వీధుల్లో ఊరేగి భక్తులను కటాక్షిస్తారు. ఏప్రిల్ 4, 18వ తేదీల్లో శుక్రవారాల్లో సాయంత్రం 6 గంటలకు ఆండాళ్ అమ్మవారిని ఆలయ నాలుగుమాడ వీధుల్లో ఊరేగింపు నిర్వహిస్తారు. 6న శ్రీరామనవమి సందర్భంగా సాయంత్రం సీత,లక్ష్మణ,ఆంజనేయ సమేత శ్రీపట్టాభి రామస్వామి వారు మాడ వీధుల్లో భక్తులకు అభయమిస్తారు. 12న పౌర్ణమి, ఉత్తర నక్షత్రం సందర్భంగా సాయంత్రం గరుడ వాహనంపై గోవిందరాజస్వామివారు విహరించి భక్తులను అనుగ్రహించనున్నారు. 22వ తేదీ శ్రవణ నక్షత్రాన్ని పురస్కరించుకుని సాయంత్రం 6 గంటలకు శ్రీభూ సమేత శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారు ఆలయ నాలుగు మాడ వీధుల్లో విహరించి భక్తులను అనుగ్రహిస్తారు. ఏప్రిల్ 23 నుండి మే 2వ తేదీ వరకు భాష్యకార్ల ఉత్సవం నిర్వహించనున్నారు.

## బీసీల సంక్షేమానికి జ్యోతిరావు పూలే సేవలు చిరస్మరణీయం

(మొదటిపేజీ తరువాయి)

బీసీ భవన్‌ను సకల సౌకర్యాలతో, సర్వాంగ సుందరంగా తీర్చిదిద్ది ప్రారంభించుకోవడం జరిగిందన్నారు. బీసీల జీవనోపాధులను మెరుగపరచడానికి వ్యవసాయ, పశు పోషణ, మొదలైన రంగాల ద్వారా పూర్తి సహకారం అందిస్తామన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రూ.4,000లు పెన్షన్ పంపిణీ చేసి శభాస్ అనిపించుకున్నారన్నారు. మహిళలకు సహాయంగా వారికి ఇచ్చిన మాట ప్రకారం ప్రతి ఏటా ఉచితంగా మూడు సిలిండర్ల పంపిణీ కార్యక్రమం చేపట్టి విజయవంతంగా నిర్వహిస్తున్నామన్నారు. ప్రభుత్వం ఏర్పాటైన 9నెలల కాలంలో చిత్తూరు డిపోకు 31నూతన ఆర్టీసీ బస్సులను మంజూరు చేశామన్నారు. ఎన్డిఏ కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో జిల్లా అభివృద్ధికి అలుపెరుగని పోరాటం చేస్తామన్నారు. చిత్తూరు జిల్లా చెన్నై, బెంగళూరు పట్టణాలకు దగ్గరగా ఉండడం, ఎక్స్‌ప్రెస్‌వే, నేషనల్ హైవేలు అనుసంధానం కావడంతో పలు పరిశ్రమలు ఏర్పాటుకు అవకాశం ఉందని, యువతకు ఉపాధి కల్పనకు కృషి చేస్తామన్నారు. జిల్లా కలెక్టర్, స్థానిక శాసన సభ్యుల చొరవతో స్వచ్ఛంద సంస్థలు నోడల్ ఏజెన్సీల ద్వారా సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో జిల్లాలో దాదాపు 301 మంది విభిన్న ప్రతిభావంతులైన బాల బాలికలకు ట్రైసైకిల్‌లు, హియరింగ్ ఎయిడ్‌లు, మొదలగు సహాయక ఉపకరణాల పంపిణీ చేపట్టామన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ అన్ని హంగులతో మహాత్మా జ్యోతి రావు పూలే బిసి భవన్ ను నిర్మించుకున్నామని, ఈ భవనంలో భవిష్యత్తులో పలు కార్యక్రమాలు చేపడతామన్నారు. బిసిల అభ్యున్నతికి అవసరమైన పలు సమావేశాలు, పోటీ పరీక్షల నిర్వహణకు అవసరమైన శిక్షణా తరగతులు, సామాజిక కార్యక్రమాలు నిర్వహణకు బిసి భవన్‌ను ఉపయోగించడం జరుగుందన్నారు. కార్యక్రమాలు, సమావేశాల నిర్వహణకు అవసరమైన వెలుతురుతో కూడిన గదులు, త్రాగునీటి వసతి, వంట గది, అదనపు గదులతో బిసి భవన్ నిర్మాణం చేయడం జరిగిందని, బీసీ సంక్షేమ శాఖ అధికారులు బీసీ భవన్ పరిసర ప్రాంతాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. చిత్తూరు ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజల సంక్షేమం ఏకైక అజెండాగా ఎన్డిఏ కూటమి ప్రభుత్వం ఏర్పడిందన్నారు. ముఖ్యమంత్రి రాజకీయంగా ఎస్సి, ఎస్టి, బిసి, మైనారిటీ లకు సమాన హక్కులు కల్పించారు. బీసీల ఎదుగుదలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతినిత్యం వెన్నుదన్నుగా ఉంటుందన్నారు. చిత్తూరు నియోజకవర్గంలో ప్రజలకు ఏ అవసరం వచ్చినా అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ అముద, చుడా చైర్ పర్సన్ కటారి హేమలత, ఉప మేయర్ రాజేష్ రెడ్డి, సమగ్ర శిక్ష ఏపీసీ వెంకట రమణ, జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి రబ్బానీ భాష, ఈడి బీసీ కార్పొరేషన్ శ్రీదేవి, వన్యకుల క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ సిఆర్ రాజన్, మాజీ ఎమ్మెల్సీ దొరబాబు, నాయకులు చల్లా బాబు, ఏఎస్ మనోహర్, గాంధీ, అట్లూరి శ్రీనివాసులు, చంద్రప్రకాష్, కార్పొరేటర్లు సుజని, అశోక్, ఇందు కురబ కార్పోరేషన్ డైరెక్టర్ రమణ, బీసీ నాయకులు సిఏంటి త్యాగరాజన్, షణ్ముగం, సతీష్, శ్రీనివాసులు, పూసల రవి, రాణి, శరత్ చంద్ర, అద్దంకి రమణ, విజయ కుమార్, నాగరాజు గౌడ్, ధరణి ప్రకాష్, వెంకటేష్ యాదవ్, గోపాల్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.





## మహిళా, శిశుసంక్షేమ శాఖ అనుబంధ శాఖల సమన్వయంతో మంచి ఫలితాలు సాధించవచ్చు

(మొదటిపేజీ తరువాయి)

అరికట్టాల్సిన బాధ్యత ఉందన్నారు. ముఖ్యంగా గ్రామాల్లో మైనారిటీ తీరని యువతీ యువకులను గుర్తించాలని , అలాగే పాఠశాల డ్రాప్ ఔట్స్‌పై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. మహిళా శిశు సంక్షేమ శాఖ పురోగతి అన్ని శాఖల సమన్వయంతో ముడిపడి ఉందని, అన్ని సంబంధిత శాఖలు చక్కటి విధానంలో పని చేయాలని అన్నారు. మహిళా శిశు సంక్షేమ శాఖ వైద్య ఆరోగ్య శాఖ అనుసంధానంతో చాలా ముడిపడి ఉంటుందని అన్నారు. స్టంటింగ్, బరువు తక్కువ గల పిల్లలు, మాల్ న్యూట్రిషన్ పిల్లలపై ప్రత్యేక దృష్టి సారించి సప్లిమెంట్ న్యూట్రిషన్ అందించాలని సూచించారు. పుట్టిన పిల్లల నుండి వారు పాఠశాలలో చేర్చే వరకు అంగన్వాడీ కేంద్రాలలో ఆట పాటలతో విద్య అందించి వారిని ఎలాంటి డ్రాప్ అవుట్ లేకుండా రెగ్యులర్ పాఠశాలల్లో చేర్పించడం మన బాధ్యత అని తెలిపారు. వాష్ కార్యక్రమం, సక్షం కార్యక్రమం అమలు చక్కగా జరగాలని సూచించారు. సక్షం పాఠశాలల కొరకు కేంద్ర ప్రభుత్వం లక్ష రూపాయలు ఇస్తోందని, వాటితో ఎంతో అద్భుతంగా సదుపాయాల కల్పనతో పిల్లలు ఆకర్షితులై వారి నమోదు శాతం పెరిగేలా సదరు అంగన్వాడి పాఠశాలకు వెళ్ళాలి అనే భావన కలిగేలా నిర్వహించాలని తెలిపారు. బేబీ ఫీడింగ్ రూంల ఏర్పాటు ఎంతో సృజనాత్మకంగా అన్ని సదుపాయాలతో ఏర్పాటు చేయడం చాలా అద్భుతమని అన్నారు. పోక్సో కేసులపై, చట్టం పై అమ్మాయిలకు, అబ్బాయిలకు అవగాహన కల్పించాలని సూచించారు. సోషల్ మీడియా, సినిమాల ప్రభావం టీనేజ్ పిల్లలపై ఎక్కువ ప్రభావం ఉంటుందని, బాల్య వివాహాలు, టీనేజ్ ప్రెగ్నెన్సీలు జరగకుండా చూడాలని, వాటి వలన కలిగే అనర్థాలను అమ్మాయిలకు వివరించాలన్నారు. ఐసిపీఎస్ కార్యక్రమం ఒక మంచి కార్యక్రమం అని అన్నారు. అప్పుడే పుట్టిన బిడ్డనుండి 1000 రోజుల వరకు తల్లికి, వారి కుటుంబాలకు ఏప్రిల్ 8 నుండి పోషణ్ అభియాన్ కార్యక్రమం ద్వారా పలు అవగాహన కార్యక్రమాలపై వివరించాలని తెలిపారు. జల్ జీవన్ మిషన్, స్వచ్ఛ ఆంధ్ర అనుసంధానంతో రన్నింగ్ వాటర్ మరుగుదొడ్లు ఉండేలా సకాలంలో పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. మహిళ వర్కింగ్ ఉమెన్ హాస్టల్ నందు ఖాళీలు భర్తీ చేయాలని సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి మహిళా పోలీస్ వారి అనుసంధానంతో పర్యవేక్షించాలని సూచించారు.చైల్డ్ ప్రొటెక్షన్ సెల్ బలోపేతం చేయాలని సూచించారు. దివ్యాంగులకు సిఆర్సీ నెల్లూరు వారి ద్వారా అసెస్మెంట్ క్యాంపులు నిర్వహించి జిల్లాలో అవసరమైన వారికి కృత్రిమ అవయవాలు, ట్రై సైకిల్, బ్యాటరీ సైకిల్ అందించేలా చూడాలని, బ్యాటరీ ట్రై సైకిల్ ల అవసరమైనన్ని ప్రొక్యూర్ చేసి పంపిణీ కి చర్యలు చేపట్టాలని సూచించారు. సీనియర్ సిటిజన్స్ కార్డ్స్ మంజూరు ఎప్పటికప్పుడు ఇవ్వాలని, సీనియర్ సిటిజన్స్ చట్టాల అమలు పక్కాగా అమలు అయ్యేలా చూడాలని అన్నారు. ట్రాన్స్ జెండర్ లకు రేషన్ కార్డు, జాబ్ కార్డు అందించేలా చర్యలు చేపట్టాలని సూచించారు. సీనియర్ సిటిజన్, విభిన్న ప్రతిభావంతులకు సంబంధించిన నిర్దేశిత కమిటీ సమావేశాలు ఎప్పటికప్పుడు నిర్వహించాలని సూచించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బాల్య వివాహాల వలన అమ్మాయిల ఆరోగ్యం మరియు పుట్టే పిల్లలు ఎదుగుదల లేకుండా పుడతారని తెలిపారు. అంగన్వాడి కేంద్రాలు పటిష్ఠంగా పని చేయాలని పిల్లలను తమ సొంత పిల్లలు లాగ చూసుకోవాలని అన్నారు. పలు ఖాళీలు పూరించామని, ఎప్పటికప్పుడు మార్గదర్శకాల మేరకు ఖాళీలు భర్తీ చేస్తామని తెలిపారు. సోక్ పిట్స్ నిర్మాణం నిర్ధేశాల మేరకు చేపడతామని తెలిపారు. పింక్ టాయిలెట్స్ లో పురోగతి చూస్తామని అన్నారు. నారావారి పల్లె పంచాయితీ పరిధిలో కేర్ అండ్ గ్రో వారి సహకారంతో అంగన్వాడి కేంద్రాల బలోపేతం కొరకు ఎంఓయు సిఎం సమక్షంలో చేపట్టడం జరిగిందని మంచి ఫలితాలు వస్తున్నాయని తెలిపారు. చిన్నారుల సంక్షేమం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తుందని, ప్రతి రూపాయి కూడా చిన్నారుల మెరుగైన ఆరోగ్యం, ఉజ్వల భవిత కోసం ఉపయోగించాలని కోరారు. ఎప్పటికప్పుడు పిల్లల ఎత్తు, బరువు కచ్చితంగా నమోదు చేయాలని, హెచ్చుతగ్గులు ఉన్న చిన్నారుల పట్ల ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు. ఈ సమీక్ష సమావేశానికి ముందు మహిళా శిశు సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో కలెక్టరేట్ లో మదర్ ఫీడింగ్ సెంటర్ ను రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ సెక్రటరీ సూర్యకుమారి జిల్లా కలెక్టర్ తో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆర్జేడీ స్త్రీ శిశు సంక్షేమ శాఖ రోహిణి, జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిణి వసంత బాయి,మహిళా డిఎస్పీ శ్రీలత, సహాయ సంచాలకులు విభిన్న ప్రతిభావంతులు మరియు సీనియర్ సిటిజన్స్, హిజ్రాల సంక్షేమ అధికారి శ్రీనివాస్, పలు నియోజక వర్గాల సిడిపీఓలు, సూపర్వైజర్లు, తదితర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# ఫోక్సో చట్టంపై విద్యార్థినిలకు అవగాహన

**గూడూరు, మేజర్‌న్యూస్:** గూడూరు పట్టణంలోని డి.ఆర్..డబ్ల్యు కళాశాలలో మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థినిలకు పోక్సో చట్టంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో సమాజంలో బాల, బాలికలపై జరుగుతున్న లైంగిక వేధింపుల నేరాల రక్షణ చట్టంపై ప్యానల్ లాయర్ అరవ పర్వాతయ్య అవగాహన కల్పించారు. అనంతరం ఎస్సి, ఎస్టీ అట్రాసిటీ సభ్యులుగా ఎంపికైన అరవ పార్వాతయ్యను కళాశాల యాజమాన్యం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో లీగల్ ఎయిడ్ కౌన్సిల్ ఎ.కోటేశ్వరరావు, అడ్వకేట్ మహబూబ్ భాష, కళాశాల ప్రిన్సిపాల్ హనుమంతరావు సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.



# నూర్ సంస్థ రంజాన్‌తోఫా కిట్ల పంపిణీ

**గూడూరు, మేజర్‌న్యూస్:** పట్టణంలోని నూర్ మసీదు నందు శుక్రవారం సాయంత్రం నూర్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో 200 నిరుపేద ముస్లిం కుటుంబాలకు రంజాన్ తోఫా కిట్లను ఆ సంస్థ అధ్యక్షుడు షేక్ అబ్రారుల్ హక్ అందజేశారు. సంస్థ అధ్యక్షుడు మాట్లాడుతూ గత 15 సంవత్సరాలుగా నూర్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి అతిథిగా పాల్గొన్న మొహమ్మద్ మగ్ధూమ్ మాట్లాడుతూ నూర్‌స్వచ్ఛంద సేవా సంస్థ సేవలు అభినందనీయమన్నారు. రాబోయే రోజుల్లో కూడా నూర్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు అబ్రారుల్ హక్, ఇనాముల్ హక్, డాక్టర్ రిజ్వానుల్ హక్, హజరత్ ఖమరుల్ ఇస్లాం, హజరత్ నజ్ముల్ హుదా, సలీం, అఖిల్, అలీం, ఆసిఫ్ పాల్గొన్నారు.




# నెత్తకుప్పం రూపురేఖలే మారిపోయాయి

**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** మండలంలోని నెత్తకుప్పం రూపురేఖలా మారిపోతున్నాయి.




స్థానిక ఎన్నికలలో చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని గ్రామ స్తులకు ఇచ్చిన హామీ మేరకు గెలిచిన కొద్ది రోజులకే నెత్త కుప్పం గ్రామ అభివృద్ధికి కోటి రూపాయలు వెచ్చించా రు. ఈ యెక్క నెత్త కుప్పం గ్రామానికి చెందిన జెడి జగన్ కాంట్రాక్ట్ పనులను ఎత్తుకొని ప్రభుత్వం ఇచ్చిన గడువు లోపల పనులను పూర్తి చేశారు. చివర రోడ్డు పని శుక్రవారంతో ముగి సాయి. ఒకప్పుడు ఆ గ్రామానికి వెళ్లాలంటే భయపడేవారు, ఆ గ్రామం గుండా పలు గ్రామా లకు వెళ్లేవారు ఎలా వెళ్లాలో భయపడుతూ వెళుతుంటారు. ఇంకో పది రోజులు తర్వాత రోడ్డుపై వాహనాలు వెళ్లేందుకు అనుమతి ఇస్తామని కాంట్రాక్టర్, అధికారులు తెలపడంతో వాహనదారుల ఆనందం వ్యక్తం చేస్తున్నారు. జెడి జగన్ మాట్లాడుతూ మా గ్రామాని రూపురేఖలు మార్చిన పులివర్తి నానికి రుణపడి ఉంటామన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని నెరవేర్చ డంతో పాటు అభివృద్ధికి తోడ్పడుతున్న వ్యక్తి మన పులివెందుల నాని అని కొనియాడారు.

# బీసీల ర్యాలీని విజయవంతం చేద్దాం

**కట్టా జయరాం యాదవ్**

**తిరుపతి ప్రెస్‌క్లబ్, మేజర్‌న్యూస్:** యాదవ కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ గా తిరుపతి పార్లమెంటు టిడిపి అధ్యక్షులు గొల్ల నరసింహ యాదవ్ ఏప్రిల్ 2న విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ప్రమాణ స్వీకార చేస్తారని, 4వ తేదీ తిరుపతిలో పూలే విగ్రహం నుండి కచ్చప్పి ఆడిటోరియం వరకు భారీ ర్యాలీని నిర్వహించి సన్మాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు యాదవ సంఘం నాయకులు కట్టా జయరాం యాదవ్ తెలిపారు. శుక్రవారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తిరుపతిలోని బీసీ నాయకులు, యాదవ సంఘం నాయకులు, కూటమి ప్రజా ప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరై సన్మాన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ విలేకరుల సమావేశంలో అశోక్ సామ్రాట్ యాదవ్, హేమంత్ యాదవ్, నైనార్ మహేష్ యాదవ్, సుబ్బు యాదవ్, భరణి యాదవ్, వెంకటాద్రి యాదవ్, రవిశంకర్ పాల్గొన్నారు.




# అమ్మవారిని దర్శించుకున్న కొండేపాటి : ఎమ్మెల్యే

**గూడూరు, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం నాయకులు కొండేపాటి గంగాప్రసాద్ ముత్యాలమ్మవారిని దర్శించుకున్నారు. శుక్రవారం ఉదయం తూర్పుకనుపూరు వచ్చిన ఆయనకు గూడూరు ఎంఎల్ఏ డాక్టర్ పాశిం సునీల్‌కుమార్ వెంకటగిరి ఎంఎల్ఏ రామకృష్ణలు దేవాదాయశాఖ అధికారులతో కలసి సాధర స్వాగతం పలికారు. ఆలయంలో వీరికి దేవాదాయశాఖ అధికారులు పూర్ణ కుంభ స్వాగతం పలకగా అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. ఆలయ సంప్రదాయాల ప్రాకారం పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందచేశారు. వీరి వెంట పెంచలకోసం దేవస్థానం మాజి చైర్మెన్ తానంకి నానాజి, ఇఓ నవీన్‌కుమార్, ఫెస్టివల్ కమిటీ సభ్యులు దశరధరామారిరెడ్డి, మండలపార్టీ అధ్యక్షులు ఉచ్చూరు వెంకటేశ్వర్లు రెడ్డి, రాష్ట్ర తెలుగుమహిళ గుండాల లీలావతి, వినయ్‌కుమార్‌రెడ్డి, చిరంజీవి, పెద్ద సంఖ్యలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# సమస్యలు పరిష్కరించాలని కలెక్టర్ జనసేన నాయకుడు వినతి



**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** గంగాధర్ నెల్లూరు నియోజకవర్గంలో సమస్యలు పరిష్కరించాలని గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ బాధ్యులు, ఏపీ మాల వెల్ఫేర్ కోపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ డాక్టర్ యుగంధర్ కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ సుమిత్ కుమార్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఆయన మాట్లాడుతూ పాలసముద్రం మండలం, వెంగళరాజు కుప్పం పంచాయతీ, కన్యకాపురం బీసీ కాలనీకి వాసులకు కేటాయించిన స్మశాన వాటిక దురాక్రమణ నుండి ప్రభుత్వ భూమిని కాపాడాలని, వెదురుకుప్పం మండలం, బొమ్మయ్యపల్లి పంచాయితీ, తెల్లగుండ్లపల్లి గ్రామస్తులకు నీటి ట్యాంకు నిర్మాణం కొట్టార్వేడు గ్రామపంచాయతీ, కొట్టార్వెడు గ్రామం సామాన్య రైతు భూమిని కాపాడాలని. సదరన్ క్యాంపు ఏప్రిల్ 1వ తేదీ నుంచి నిర్వహించనున్న నేపథ్యంలో, నియోజకవర్గంలో పడకకే పరిమితమై ఇబ్బంది పడుతున్న దివ్యాంగులకు, వృద్ధాప్యంలో ఉన్న వారి కొరకు చేరువయ్యే విధంగా తగు సమాచారం ఇళ్ల వద్దకే వెళ్లే విధంగా చేయాలనీ. ఈ కార్యక్రమంలో పెనుమూరు మండల అధ్యక్షులు శ్రీనివాసులు, జిల్లా సంయుక్త కార్యదర్శి రాఘవ, టౌన్ కమిటీ అధ్యక్షులు రాజేష్, ఎస్ఆర్ పురం మండలం ఉపాధ్యక్షులు చందు, వెదురుకుప్పం మండల యువజన నాయకులు చందు, మండల ప్రధాన కార్యదర్శి మత్తు కుమార్, కార్వేటి నగరం మండల బూత్ కన్వీనర్ సురేష్ రెడ్డి పాల్గొన్నారు.

# ఉన్నంకు ఘన సత్కారం

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** వైఎస్ఆర్సిపి ఉమ్మడి చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమించిన ఉన్నం వాసుదేవ నాయుడు శ్రీకాళహస్తీశ్వర స్వామిదేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు ఆధ్వర్యంలో వైసీపీ నాయకులు శుక్రవారం ఘనంగా సత్కరించారు. వాసుదేవ్ నాయుడుకు పుష్ప మాలలు వేసి పూల కిరీటం అలంకరించి ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. పార్టీ అధికారంలో లేనప్పుడే పార్టీని కాపాడుకుంటూ ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజల సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ ప్రభుత్వం ద్వారా ప్రజలకు న్యాయం జరిగేలా చేయడమే మన ప్రథమ కర్తవ్యంగా పని చేద్దామని అంజూరు తారక శ్రీనివాసులు పిలుపునిచ్చారు. శ్రీకాళహస్తి వైఎస్ఆర్సిపి పార్టీ సమన్వయకర్త బియ్యపు మధుసూదన్ రెడ్డి ఆశీస్సులతో సీనియర్ నాయకుడు ఉన్నం వాసుదేవ నాయుడు ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి కావడం మనందరికీ గర్వకారణం అని, ఆది నుంచి పార్టీ కోసం కష్టపడుతున్న నాయకుడని కొనియాడారు. నన్ను పిలిచి అభినందించినందుకు అంజూరు తారక శ్రీనివాసులుకి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కోవి చంద్రయ్య నాయుడు, స్వర్ణ మూర్తి, భాస్కర్ ముదిరాజ్, చంద్రరాజు,దేవస్థానం మాజీ పాలకమండలి సభ్యులు సాధనమున్న రాయల్, బుల్లెట్ జయశ్యామ్ మాజీ కౌన్సిలర్ ఉత్తరాది శరవణ కుమార్, కంట ఉదయ్ కుమార్, పట్టణ యువజన అధ్యక్షుడు శ్రీవారి సురేష్, వైయస్సార్సీపి నాయకుల బాల్ శెట్టి చంద్ర శేఖర్, కొల్లూరు హరినాథ్ నాయుడు, మని నాయుడు, పజిల్, ఆశ కిరణ్, వేలూరు రమేష్, కళ్యాణ్, విజయ్ కుమార్ రెడ్డి, ముని కుమార్, ప్రసాద్, ఈశ్వర్ సాయి పాల్గొన్నారు.



# నాలుగు కేసులు కాదు 40 కేసులు పెట్టుకోండి : మోహిత్ రెడ్డి

**తిరుపతి రూరల్, మేజర్‌న్యూస్:** అధికార పార్టీ నాయకులు పోలీసులను అడ్డుపెట్టుకొని వైఎస్ఆర్ పార్టీ నాయకులపై కేసులు బనాయిస్తున్నారని తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చాక నాపైన ఇప్పటికే నాలుగు కేసులు నమోదయ్యాయని ఇంకా 40 కేసులు పెట్టిన కూడా భయపడేది లేదని వైయస్సార్ పార్టీ నాయకులు చెవిరెడ్డి మోహిత్ రెడ్డి అన్నారు. శుక్రవారం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైయస్సార్ పార్టీ నిన్న జరిగిన ఎన్నికలలో గెలుపొందడంతో కార్యకర్తలు జై జగన్ జైజై జగన్ అంటూ నినాదాలు చేసి సంబరాలు చేసుకోవడం తప్పంటారా అని ప్రశ్నించారు. సాక్షాత్తు రాష్ట్రంలోని అత్యున్నత న్యాయస్థానంలో అనేకమంది న్యాయమూర్తులు పోలీసులను తప్పు చేయొద్దని హెచ్చరిస్తుంటే అమాయకులపై వాళ్లు పెడుతున్న కేసులను తప్పు పడుతుంటే మళ్లీమళ్లీ అదే తప్పులు చేసిన పోలీసులు ఏమనాలని విమర్శించారు. కేవలం పోస్టింగ్ కోసం ఈ స్థాయికి ఇలా దిగజారడం పోలీస్ వ్యవస్థకె సిగ్గుచేటుని మంచిది కాదని వోపోయినారు. ఈ కూటమి ప్రభుత్వం అరాచకాలుపై పోరాటాలు కొనసాగిస్తామన్నారు. మా నాన్నపై 88 కేసులు పెట్టారు, జగనన్నను జైల్లో పెట్టారు ఆయనే మాకు స్ఫూర్తి తప్పుడు కేసులకు ఎక్కడ భయపడమని తెలిపారు. ఇదే విధంగాతప్పుడు కేసులు బనాయిస్తే ఎస్పీ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ పార్టీ నాయకులు మూలం బాబు రెడ్డి, మాధవరెడ్డి నరేష్ రెడ్డి, ఓబుల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ఈవీఎం గోడౌన్ వద్ద నిరంతర పటిష్ట భద్రత ఉండాలి

**- జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ వెంకటేశ్వర్**



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్ :** జిల్లాకు సంబంధించి ఈవీఎంలను భద్రపరిచిన గోదాము వద్ద 24x7 నిరంతరం పటిష్టమైన నిఘా, భద్రత ఉండాలని జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ వెంకటేశ్వర్ ఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎన్నికల కమీషన్ ఆదేశాల మార్గదర్శకాలు ఆదేశాల మేరకు త్రైమాసిక తనిఖీల్లో భాగంగా తిరుపతి జిల్లా రేణిగుంట విమానాశ్రయం సమీపంలోని సెంట్రల్ వేర్ హౌసింగ్ గోడౌన్ నందు భద్ర పరచబడిన ఈవీఎం గోదామును శుక్రవారం రాజకీయ పార్టీ ప్రతినిధుల సమక్షంలో జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గోదాములో భద్రపరిచిన ఈవీఎం యంత్రాలు బియులు, సియూలు, వివి ప్యాట్ లను, అక్కడి భద్రతా ఏర్పాట్లను, సీసీ కెమెరాలు, సీలింగ్ తదితరాలను జిల్లా కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలన చేసారు. అనంతరం ఈవీఎం గోడౌన్ రిజిస్టర్ నందు సంతకం చేశారు. ఈ కార్యక్రమంలో ఈవిఎం గోడౌన్ ఇంఛార్జి మరియు ఎస్డిసి సుధారాణి, ఎన్నికల సెల్ సూపరింటెండెంట్ ప్రసాద్, రేణిగుంట తహాశీల్దార్ సురేష్ ఎలెక్షన్ సెల్ పవన్, రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించండి

**- రాష్ట్ర రవాణా శాఖ, జిల్లా ఇన్చార్జి మంత్రి రాంప్రసాద్ రెడ్డి**



**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** జిల్లా వ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని రాష్ట్ర రవాణా శాఖ, జిల్లా ఇన్చార్జి మంత్రి మండపల్లి రాంప్రసాద్ రెడ్డి జిల్లా తెలుగుదేశం పార్టీ నాయకులకు, ఎమ్మెల్యేలకు సూచించారు. శుక్రవారం చిత్తూరు నగరం లోని స్థానిక బిసి భవనం ను ప్రారంభించి అందులో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని అనంతరం జిల్లా టిడిపి కార్యాలయంకు విచ్చేశారు. సందర్భంగా టిడిపి జిల్లా అధ్యక్షులు సి ఆర్ రాజన్, మాజీ ఎమ్మెల్సీ రాజసింహులు, టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి సురేంద్ర కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్, చూడ చైర్మన్ కటారి హేమలత, జిల్లా కార్యాలయ కార్యదర్శి మోహన్ రాజ్ మంత్రికి ఘన స్వాగతం పలికారు. ఇందులో భాగంగా మంత్రి నాయ కులను కార్యకర్తల ను ఉద్దేశించి మాట్లాడుతూ నేడు 42వ పార్టీ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని ప్రతి గ్రామంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి జెండా ఎగురవేసి ఎన్టీఆర్ చిత్రపటానికి నివాళులర్పిచ్చి పూజా కార్యక్రమం నిర్వహించాలని కోరారు. టిడిపి సభ్యత్వం తీసుకున్న ప్రతి ఒక్కరికి పార్టీ మెంబర్షిప్ కార్డులు పంపిణీ చేయాలని నాయకులకు సూచించారు. ఎందుకు రావాలి కుటుంబ సాధికార సారధులను ప్రతి 60 ఓటర్లకు ఇద్దరిని నియమించుకోవాలని, నెలకు ఒకసారి కార్యకర్తలు నాయకులు ఎమ్మెల్యేలతో రివ్యూ మీటింగ్ నిర్వహిస్తానని ఆ రివ్యూ మీటింగ్‌లో కార్యకర్తల సమస్యలను పార్టీ అంతర్గత విషయాలపై చర్చిస్తామని తెలిపారు ఏప్రిల్ నుంచి గ్రామస్థాయి మండల స్థాయి నియోజకవర్గస్థాయి జిల్లా స్థాయి పార్టీ సంస్థగా ఎన్నికలు నిర్వహించి కమిటీలు ఎన్నుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో టీడీపీ నాయకులు జిల్లా కార్యదర్శి ఇందిరమ్మ, జై చంద్ర నాయుడు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో రోగులకు ఉచిత భోజన సరఫరాను ప్రారంభించిన ఎమ్మెల్యే పులివర్తి నాని

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** మండలంలోని నారావారిపల్లి ప్రభుత్వ వైద్య సంస్థల్లో చికిత్స పొందుతున్న రోగులకు మెరుగైన సేవలు అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం నూతన కార్యక్రమాలను అమలు చేస్తోంది. కమ్యూనిటీ హెల్త్ సెంటర్ కు విచ్చేసిన ఎమ్మెల్యేకు వైద్యులు కూటమి నాయకులు ఘనస్వాగతం పలికారు. వైద్యులకు నమస్కరిస్తూ పేరు పేరునా పరిచయం చేసుకొని పలకరించి ముందుకు సాగారు. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా ఆసుపత్రిలో మినరల్ వాటర్ సరఫరా సేవను ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం నారావారిపల్లి కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో రోగులకు ఉచిత భోజన సౌకర్యాన్ని ఎమ్మెల్యే పులివర్తి నాని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ వైద్య సంస్థల్లో శుద్ధమైన తాగునీరు, ఉచిత భోజనం, నాణ్యమైన వైద్యం అందించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తున్నదని అన్నారు. "శుద్ధమైన త్రాగునీరు అందుబాటులో లేకపోతే రోగులకు అనేక ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయి. అందుకే ఈ మినరల్ వాటర్ సరఫరా ద్వారా రోగులకు సురక్షితమైన నీరు అందించేందుకు చర్యలు తీసుకున్నామన్నారు. "పేద, అణగారిన వర్గాలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం. రోగులకు పోషకాహారాన్ని అందించడం ద్వారా వారి ఆరోగ్యాన్ని మెరుగుపరిచే ఉద్దేశంతో ఈ ఉచిత భోజన పథకాన్ని అమలు చేస్తున్నాం" అని అన్నారు. ఈ పథకంలో భాగంగా ఆసుపత్రిలో చేరిన రోగులకు ఉదయం టిఫిన్, మధ్యాహ్నం భోజనం, రాత్రి భోజనం పూర్తిగా ఉచితంగాఅందించబడుతుంది. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులు ఉచిత భోజనం, మినరల్ వాటర్ సరఫరా పథకాలకు మంచి స్పందన చూపుతున్నారు. "ఈ సదుపాయాలతో మేము ఆర్థికంగాకొంతఉపశమనం పొందుతున్నాం. పోషకాహార భోజనం అందడం ఆరోగ్యంగా ఉండేందుకు సహాయపడుతుంది" అని వారు అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలోసర్పంచ్ లక్ష్మీగిరి నాయుడు, డిఎంహెచ్ఓ డాక్టర్ ఏ. రవికుమార్, డాక్టర్ వంశీ, డాక్టర్ ఉమామహేశ్వర్, జూనియర్ వెటర్నరీ ఆఫీసర్ వెంకటముని, తహాశీల్దార్ శివ రామ సుబ్బయ్య, ఎంపీడీవో వెంకటరత్నం నాయుడు, టిడిపి నాయకులు రమేష్ రెడ్డి,ప్రవీణ్ కుమార్ రాయల్, శానంభట్ల తులసి రెడ్డి, దేవిలాల్, నిరంజన్ నాయుడు, శానం బట్ల సురేష్ రెడ్డి,రాజులు గారి వినోద్ కుమార్‌రెడ్డి, మునిరత్నం రాయల్, రాజా రాయల్ , బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటముని, బిజెపి రాష్ట్ర నాయకుడు సుబ్రహ్మణ్యం యాదవ్,చైతన్య, కూటమి నాయకులు,ప్రజలు పాల్గొన్నారు.



## సూర్య కథనానికి స్పందించిన డిఎల్‌పిఓ ప్రభు రెడ్డి

**రేణిగుంట, మేజర్ న్యూస్:** సూర్య దినపత్రికలో వచ్చిన పంచాయతీ కార్యాలయంలో " కార్యదర్శి వర్సెస్ తెలుగు తమ్ముళ్లు." కథనానికి స్పందించిన డి.ఎల్.పి.ఓ ప్రభు రెడ్డి. శుక్రవారం, రేణిగుంట గ్రామపంచాయతీ కార్యాలయం సందర్శించిన ఆయన సూర్య దినపత్రికను వీక్షిస్తూ కథనంపై విచారణ చేపడతామని ఆయన తెలిపారు.





## హిందూ ధర్మం పంచాంగం ఆవిష్కరించిన టీటీడీ చైర్మన్

**తిరుమల, మేజర్ న్యూస్:** హిందూ ధర్మం ఛానెల్ రూపొందించిన విశ్వవసు నామ సంవత్సర పంచాంగాన్ని టీటీడీ చైర్మన్ బీ.ఆర్.నాయుడు తిరుమలలోని పెద్ద జీయర్ మఠంలో పెద్ద జీయర్ స్వామితో కలిసి ఆవిష్కరించారు.పంచాంగంలోని విశేషాలను చైర్మన్ పెద్ద జీయర్ స్వామికి వివరించారు. ఈ సందర్భంగా మఠంలోని మందిరంలో పంచాంగాలకు పూజలు నిర్వహించి చైర్మన్ ను పెద్ద జీయర్ స్వామి పట్టు వస్త్రంతో సత్కరించి ఆశీర్వాదం అందజేశారు.

## ప్రకృతి వ్యవసాయంతో అధిక దిగుబడులు

**- ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం**

**సత్యవేడు, మేజర్‌న్యూస్:** రసాయన రహిత ప్రకృతి వ్యవసాయం వైపు రైతులు మొగ్గు చూపాలని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం పిలుపునిచ్చారు. శుక్రవారం ఉదయం నాగలాపురం ఎంపీడీఓ కార్యాలయంలో వ్యవసాయ శాఖ, వాటి అనుబంధ శాఖల అధికారులు, సిబ్బంది సమావేశమై ఖరీఫ్ సీజన్ లో పండించే పంటలపై ప్రణాళికలు రూపొందించడంతో తో పాటు ప్రకృతి వ్యవసాయ పద్ధతులపై చర్చించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం వల్ల భూమికి, రైతులు, వినియోగదారునికి మేలు జరుగుతుందన్నారు. అలాగే నాణ్యమైన, ఆరోగ్యవంతమైన పంటను పొందవచ్చని, పంట పండించే ఖర్చు కూడా బాగా తగ్గుతుందని ఎమ్మెల్యే వివరించారు. అనంతరం రైతులకు వ్యవసాయ పనిముట్లు ను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## శ్రీవారి సేవలో పాల్గొన్న ప్రముఖులు

**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని తెలంగాణ ఎమ్మెల్యే మహేందర్ రెడ్డి దర్శించుకున్నారు. శుక్రవారం ఉదయం విఐపీ విరామ సమయంలో స్వామి వారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శనానంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదశీర్వచనం అందించగా ఆలయ అధికారులు శ్రీవారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆలయం వెలుపల మీడియాతో మాట్లాడుతూ... మార్చ్ 24వ తేదీ నుంచి తెలంగాణ ఎమ్మెల్యే.,ఎమ్మెల్సీ లెటర్లను శ్రీవారి దర్శనానికి అనుమతిస్తున్నందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. రెండు తెలుగు రాష్ట్రాలు అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని శ్రీవారిని వేడుకున్నని తెలిపారు.





### శ్రీవారి సేవలో పాల్గొన్న ప్రముఖ సినీ కథానాయకుడు నితిన్

కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని ప్రముఖ సినీ కథానాయకుడు నితిన్ దర్శించుకున్నారు. శుక్రవారం ఉదయం విఐపీ విరామ సమయంలో స్వామివారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శన అనంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేషశీర్వచనం అందించగా%ొ%. ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేసి పట్టువస్త్రంతో సత్కరించారు. ఆలయం వెలుపలకు వచ్చిన నితిన్ ను చూసేందుకు భక్తులు ఎగబడ్డారు. నితిన్ తో ఫోటోలు దిగేందుకు అభిమానులు ఉత్సాహం చూపారు. కొందరైతే నితిన్ ను గట్టిగా లాగి తమతో ఫోటో దిగాలని కోరారు. అందరితో సరదాగా నవ్వుతూ ఫోటోకు ఫోజులు ఇచ్చారు నితిన్ .ఆలయం వెలుపల నితిన్ మీడియాతో మాట్లాడుతూ సినిమా విడుదల ముందు శ్రీవారిని దర్శించుకోవడం ఆనవాయితీగా వస్తుందన్నారు. రాబిన్ హుడ్ సినిమా ఘనవిజయం సాధించాలని శ్రీవారిని కోరుకున్నట్లు తెలిపారు. ఆ దేవదేవుని దర్శనం చాలా బాగా జరిగిందని%ొ%. నూతన ప్రాజెక్ట్ గా తమ్ముడు అనే మూవీలో కథానాయకుడిగా నటిస్తున్నట్లు తెలిపారు.

### తిరుపతి స్మార్ట్ సిటీ పెండింగ్ పనులు

# త్వరగా పూర్తి చేయండి

## - స్మార్ట్ సిటీ చైర్మన్, కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్ :** స్మార్ట్ సిటీ నిధులతో తిరుపతి నగరంలో జరుగుతున్న పనుల్లో పెండింగ్ ఉన్న వాటిని సకాలంలో నాణ్యతతో పూర్తి చేయాలని స్మార్ట్ సిటీ చైర్మన్, జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ అన్నారు. శుక్రవారం స్మార్ట్ సిటీ ఎం.డి,, నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధ్యక్షతన స్మార్ట్ సిటీ 38 వ బోర్డు మీటింగ్ నగరపాలక సంస్థ కార్యాలయంలో జరిగింది. స్మార్ట్ సిటీ లో జరుగుతున్న అభివృద్ధి పనులను మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.మౌర్య సమావేశంలో వివరించారు. ఈ సమావేశంలో బోర్డు డైరెక్టర్ లు జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు, ఇంజనీరింగ్ చీఫ్ మరియు ఇండిపెండెంట్ డైరెక్టర్లు డా.రామచంద్ర రెడ్డి, డా. రమాశ్రీ , ఢిల్లీ నుండి రవిచంద్ర, పాల్గొన్నారు. బోర్డు మీటింగ్ లో గత బోర్డు మీటింగ్ నిర్ణయాలు, అకౌంట్స్ గురించి వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. స్మార్ట్ సిటీ నిధులతో నగరంలో జరుతున్న అభివృద్ధి పనులు పెండింగ్ ఉన్నాయని వాటిని వేగంగా పూర్తి చేయాలని అన్నారు. ఐ ట్రిపుల్ సి ద్వారా నిరంతర పర్యవేక్షణ సాగేలా చూడాలని అన్నారు. నగరంలో సి సి కెమెరాల ఏర్పాట్లు త్వరగా పూర్తి చేయాలని అన్నారు. పెండింగ్ లో ఉన్న వివిధ ప్రాజెక్ట్స్ ల పనులలో పురోగతిని అధికారులు ఎప్పటికపుడు పర్యవేక్షణ చేయాలని అన్నారు. ఈ సమావేశంలో స్మార్ట్ సిటీ జి.ఎం. చంద్రమౌళి, ఈ.ఈ రవి, ఏఇకామ్ ప్రతినిధి బాలాజీ, డిఈలు , స్మార్ట్ సిటీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

### క్యారేజ్ ఆఫ్ గూడ్స్ బై సీ బిల్ - 2024

# మన దేశ సముద్ర రవాణా వ్యవస్థను ఆధునికీకరించేందుకు ఎంతో కీలకం

## -తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి



**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:** భారతదేశ సముద్ర వాణిజ్య వ్యవస్థను ఆధునికీకరించి, సమర్థవంతంగా రూపొందించేందుకు. క్యారేజ్ ఆఫ్ గూడ్స్ బై సీ బిల్ – 2024 కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టింది. ఈ బిల్లుపై జరిగిన చర్చలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ ఈ చట్టం మన దేశ సముద్ర రవాణా వ్యవస్థను ఆధునికీకరించేందుకు ఎంతో కీలకమైనదని పేర్కొన్నారు. బిల్లులోని ముఖ్యాంశాలు ప్రస్తావిస్తూ భారతదేశపు ఏదైనా పోర్ట్ నుండి దేశీయంగా, అంతర్జాతీయంగా సరుకు రవాణాకు ఈ నిబంధనలు వర్తించనున్నాయని, ఇది అంతర్జాతీయ వాణిజ్య పోటీ సామర్థ్యాన్ని పెంచుతుందని తెలిపారు. నౌక యొక్క సముద్ర ప్రయాణానికి తగిన విధంగా ఉండాలనే తప్పనిసరి బాధ్యతను తొలగించడం ద్వారా, నౌకాశ్రయదారుల, ఆపరేటర్ల బాధ్యతల మధ్య సమతుల్యత ఏర్పడుతుందని తెలిపారు. కొన్ని ప్రత్యేక మార్గాలకు, తేలికపాటి పడవలకు కూడా ఈ చట్టాన్ని వర్తింపజేసేలా సౌలభ్యతను కల్పిస్తుందని అన్నారు. అలాగే బల్క్ కార్గో మూల్యాంకనం ప్రామాణికంగా ఉండేందుకు వీలుగా నిబంధనలు రూపొందించబడ్డాయన్నారు. ఇది ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ పోర్టుల వృద్ధికి సహాయపడుతుందని, తద్వారా 110 మిలియన్ టన్నుల అదనపు కార్గో హ్యాండ్లింగ్ సామర్థ్యం పెరుగుతుందని పేర్కొన్నారు. ఈ బిల్లు ద్వారా మారిటైమ్ నిబంధనల్లో అంతర్జాతీయ మార్పులకు అనుగుణంగా మార్పులు చేయడానికి కేంద్ర ప్రభుత్వానికి అధికారం ఇవ్వబడిందన్నారు. కేంద్ర ప్రభుత్వానికి బిల్లును సులభంగా అమలు చేసేలా అవసరమైన సవరణలు చేయడానికి అధికారాన్ని కల్పిస్తుందని తెలిపారు. గతంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్‌లో ఏర్పాటు చేసిన కొత్త పోర్టుల వలన, ఓడరేవు ఆధారిత పారిశ్రామిక కార్యకలాపాలను విస్తరిస్తున్నందున ఇది ఆంధ్రప్రదేశ్‌కు ప్రయోజనకరంగా ఉంటుందన్నారు. 1925 నాటి భారతీయ సముద్ర రవాణా చట్టాన్ని రద్దు చేసి, కొత్త చట్టానికి మార్గం సుగమం చేయబడిందని తెలిపారు. ఈ చట్టం మరింత మెరుగు పరిచేందుకు కొన్ని మార్పులు సూచించారు. కొన్ని కీలక అంశాలను పునరాలోచించాలని విజ్ఞప్తి చేశారు. ప్రదానంగా సరుకు రవాణా నౌకలు ప్రయాణానికి పూర్తి స్థాయిలో సరిపోవాలని నిర్ధారించే నిబంధన లేకపోవడం షిప్పర్స్‌కు సమస్యగా మారవచ్చని అన్నారు. అంతర్జాతీయ వ్యాపారంలో వివాదాల పరిష్కారానికి స్పష్టమైన నిబంధనలు లేకపోవడం సమస్యలకు ఆస్కారం ఉందని అన్నా రు. ప్రత్యేక ఒప్పందాల ద్వారా చిన్న షిప్పింగ్ కంపెనీల హక్కుల రక్షణలో అన్యాయం జరిగే అవకాశం ఉంది. కేంద్ర ప్రభుత్వానికి ఎక్కువ అధికారాలను కల్పించడం వల్ల అనిశ్చితి తలెత్తే ప్రమాదం ఉందని తెలియజేశారు. నష్టపరిహారం విషయంలో నౌకా యజమానుల నిర్లక్ష్య నిర్ధారణకు స్పష్టమైన మార్గదర్శకాలు అవసరమని తెలిపారు. ఈ సూచనలను పరిగణనలోకి తీసుకొని, ఈ బిల్లును మరింత బలంగా తీర్చిదిద్దాలని కోరుతూ, భారత సముద్ర రవాణా రంగాన్ని ఆధునికీకరించే ఈ చట్టానికి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున మద్దతు తెలియజేశారు.

# పేదవాడిని గొప్ప వాడిగా చేయడమే ప్రధానమంత్రి మోదీ లక్ష్యం

## - బీజేపీ జిల్లా అధ్యక్షులు సామంచి శ్రీనివాస్

**సూళ్లూరుపేట, మేజర్‌న్యూస్:** భారత దేశ ప్రధాన మంత్రి నరేంద్రమోదీ పరిపాలనలో పేద వాడిని గొప్ప వాడిగా చేయాలన్నదే లక్ష్యమని అన్నారు. శుక్రవారం సూళ్లూరుపేట పట్టణంలో క్రియాశీల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అధిదులుగా బీజేపీ జిల్లా అధ్యక్షులు సామంచి శ్రీనివాస్ విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి. అధికారంలో ఉంటే నే దేశంలోని పేద ప్రజలు అభివృద్ధి చెందుతారని అన్నారు. ఇప్పటికే దేశంలో 12 కోట్లు ప్రజలు సభ్యుత్వం తీసుకోవడంజరిగిందని అదేవిధంగా ఆంధ్ర రాష్టంలో 25 లక్షల మంది సభ్యుత్వం తీసుకోవడం జరిగిందని అన్నారు. అంతే కాకుండ 25 వేల మంది క్రియాశీలక సభ్యుల ను ఎన్నో కోవడం జరిగిందిని అన్నారు. తిరుపతి జిల్లాలో కేంద్ర ప్రభుత్వం నిదులతో జరిగే అభివృద్ధి కీలక మన్నారు. నరేంద్ర మోడీ ప్రథకాలను గూర్చి అధికారుల ద్వారా తెలుసు కొని ప్రజలకు చేర వేసి ప్రతి ఇంటి పై బిజిపి జెండా ఎగిరె లా బిజెపి కార్యకర్తలు నాయుకులు పార్టీ ని బలో పేతం చేయాలన్నారు. ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వం ఇచ్చే ఉచిత గ్యాస్ సిలిండర్ల, విశ్వకర్మ యే జన పథకం ద్వార బడుగు బలహీన వర్గాల కు ఇస్తున్న పథకాలపై ప్రజలకు అనగా హన కల్పించాలన్నారు. త్వరలో శ్రీ సిటి కంపెనీకి దీటుగా దుగరాజపట్నంలో క్రిష్ సిటి అనే కంపెనీ రాబోతుందని దీంతో 25 వేల మందికి ఉద్యోగ అవకాశాలు దక్కనున్నాయని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు నూటికి నూరు శాతం నెరవేర్చిన ఘనత మోడీకే దక్కిందన్నారు. వీటిని దృష్టిలో ఉంచు కోని స్థానిక సంస్థ ల ఎన్నికల్లో మన బలం నిరూపించుకోవలన్నారు. అంతే కాకుండ నామినేట్ పదవులు కూడ కూటమిలో భాగంగా మనకు రావలసిన వాటా కూడ మనకు వచ్చే విధంగా చూస్తామని అన్నారు. మరి ముఖ్యంగా ప్రభుత్వ కార్యాలయాల్లో ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్, పోటోలతో సమానంగా ప్రధాన మంత్రి పోటో పెట్టాలని డిమే 0 డ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట ప్రదాన కార్యదర్శి సన్నా రెడ్డి దయాకర్ రెడ్డి, విజయ బాస్కర్ రెడ్డి, రంగి నేని కృష్ణదాస్, చన్నకేశవులు, సూళ్లూరుపేట అసెంబ్లి కన్వీనర్ టి. ఆది నారాయణ రెడ్డి, శేషగిరిరావు, సూళ్లూరుపేట పట్టణ అధ్యక్షులు ఎ. కిరణ్, బెజవాడ విజయమ్మ, ఎన్.శ్రీనివాసులు,ఇ. సాగర్, మండల నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.






# మధుసూదన్ రాయల్ నివాసంలో ఇఫ్తార్ విందు

**పుంగనూరు, మేజర్‌న్యూస్:** పట్టణంలోని సీనియర్ టిడిపి నాయకుడు మధుసూదన్ రాయల్ తన నివాసంలో శుక్రవారం ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పవిత్రమైన రంజాన్ మాసంలో మన ముస్లింలు సూర్యోదయానికి ముందు సూర్యాస్తమయానికి మధ్య ఉపవాసం పాటిస్తారు అన్నారు. ఉపవాసం కేవలం భోజన నిబద్ధతపైనే కాకుండా ఇది ఆత్మ నియంత్రణ ధైర్యము దైవం పట్ల నిబద్ధతను పెంచేందుకు ఒక మార్గమన్నారు. ఈ ఉపవాసాల వల్ల ఆత్మ శుద్ధి సానుభూతి సామాజిక ఐక్యతకు కూడా దారితీస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో నూరుల్లా ముబారక్ మ జి మిల్ జగదీష్ అనిల్ రాయల్ వెంకటేష్ సయ్యద్ బాషా నూర్ ష రాంపల్లి బాబా షబీర్ నూర్ అఫ్రోజ్ తదితరులుపాల్గొన్నారు.



# తెలుగు భాషా సంస్కృతుల పరిరక్షణకు ప్రతిన బూనుదాం

## - పైనేని తులసినాథం నాయుడు

**పలమనేరు మేజర్‌న్యూస్:** తెలుగు భాషా సంస్కృతుల పరిరక్షణకు ప్రతి ఒక్క తెలుగువారు ఉగాది నాడు ప్రతిన బూనాలని తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి అధ్యక్షుడు పి. తులసినాథం నాయుడు కోరారు. శుక్రవారం తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి, జాయినింగ్ ద డాట్స్ ఫౌండేషన్ సంయుక్త నిర్వహణలో ముందస్తు విశ్వావసు నామ ఉగాది పురస్కారాల కార్యక్రమాన్ని కళామందిరంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... తెలుగు రాష్ట్రాలలో అన్ని యాజమాన్య పాఠశాలల్లో మాతృభాషా మాధ్యమాన్ని తప్పనిసరి చేసి, నిష్ణాతులైన ఆంగ్ల ఉపాధ్యాయులచే ఇంగ్లీషు నేర్పించాలన్నారు. తెలుగు ప్రాధికార సంస్థను ఏర్పాటు చేయాలని తెలుగు మాధ్యమంలో చదువుకున్న వారికి ప్రభుత్వ ఉద్యోగాలలో ప్రాధాన్యత కల్పించాలని నామఫలకాలు తెలుగులో లేని చోట్ల వారికి అపరాధం విధించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా చిత్తూరుకు చెందిన నవ్యాంధ్ర రచయిత్రుల సంఘం అధ్యక్షురాలు కరణం విమల ఏర్పాటుచేసిన గీతాంజలి స్మారక పురస్కారాన్ని పలమనేరు బాలాజీ కి అందించారు. అలాగే ఎన్. భాస్కర్, డాక్టర్ రాజారెడ్డి, డాక్టర్ వాసు, డాక్టర్ సుశీల, కిరణ్ కుమార్, గురుమూర్తి, బాలాజీ, చంద్రశేఖర్, సరిత, నరసింహులు నాయుడు, రెడ్డప్ప నాయుడు, శక్తి ప్రసాదులకు శ్రీ విశ్వాస నామ ఉగాది పురస్కారాలను అందించారు. ఈ కార్యక్రమంలో సంస్థ కార్యదర్శి పుష్ప,జొన్నవిత్తుల శ్రీరామచంద్రమూర్తి, యుగంధర్, చంద్రశేఖరయ్య, నరేంద్ర, సీతారామయ్య, మాధవరెడ్డి, తదితరులు పాల్గొన్నారు,



## ఉగాది రంజాన్ తోఫా అందించిన విశ్రాంత డిఎస్పీ



**పుంగనూరు, మేజర్‌న్యూస్:** ప్రగతి దాత సేవా సంస్థ అధ్యక్షులు సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు విశ్రాంత డి.ఎస్.పి సుకుమార్ బాబు శుక్రవారం ప్రతి సంవత్సరం లాగే హిందూ ముస్లిం సోదరులకు ఉగాది రంజాన్ తోఫా 350 కుటుంబాలకు కిట్టు రూపంలో అందించారు కిట్టులో ఒక చీర ఒక జాకెట్టు ఒక పంచ ఒక టవల్ నూనె ఒక ప్యాకెట్లు షుగరు ప్యాకెట్లు రైస్ 2 కేజీలు నెయ్యి 100 గ్రాములు బెల్లము హాఫ్ కిలో సేమ్యా కందిపప్పు ఆయిల్ ప్యాకెట్ మొత్తం 11 ఐటమ్స్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనం సంపాదించిన దాంట్లో 10% ఇతరులకు పంచాలి అనే మా నాన్న డేవిడ్ ఆశయాలను ఆదర్శంగా చేసుకుని గత22 సంవత్సరాలుగా ప్రగతిదాత వాలంటీ సేవా సంస్థ స్థాపించి ఆ రోజు నుంచి నా చేతనైన సాయం చేస్తున్న అన్నారు ఈకార్యక్రమంలో హెడ్మాస్టర్ భరత్ భూషణ్ వాల్మీకి నాయకుడు అద్దాలు నాగరాజా తెలుగుదేశం నాయకుడు శ్రీనివాసులు, రవికుమార్ శెట్టి సుబ్బన్న, రెడ్డప్ప, సేవా సంస్థ ట్రెజరర్ కే సులోచన, అనిరుద్ ఎక్స్పోర్ట్స్ అండ్ ఇంపోర్ట్స్ వైస్ ప్రెసిడెంట్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పోషక ఆహార లోపాన్ని అధిగమిద్దాం



**పూతలపట్టు మేజర్‌న్యూస్:** నవచేతన్ ఆధార్ షీలా కార్యక్రమం ద్వారా పిల్లల్లో పోషకాహార లోపాన్ని అధిగమించడానికి అంగన్వాడి కార్యకర్తలు చర్యలు చేపట్టాలని సిడిపిఓ సూచించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో మాట్లాడుతూ పోషన్ బి పడాఓ బి కార్యక్రమంలో భాగంగా మండలంలోని అంగన్వాడీ కార్యకర్తలకు శిక్షణ ఇచ్చారు. మూడు నుంచి ఆరు సంవత్సరాల పిల్లలకు ఆధార్ షీలా ద్వారా 25 రోజులు పోషకాహారం అందే విధముగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. విటమిన్ ఏ ఐరన్ విటమిన్ డి అయోడిన్ లోపం తగ్గించడానికి ఆకుకూరలో వాడడం వలన ఆరోగ్యవంతంగా ఉంటారని ఉంటారని పుట్టిన బిడ్డకు కూడా ఎలాంటి ఆరోగ్య సమస్యలు లేకుండా ఉంటాయని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రతిభ కనబరిచిన అంగన్వాడి వర్కర్లకి ప్రశంస పత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు భారతి, అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైస్ ఎంపీపీగా ఎన్నికైన కన్నెమ్మకు అభినందనలు : మాజీ మంత్రి రోజా



**నగరి, మేజర్‌న్యూస్:** నగరి నియోజకవర్గం విజయ పురం మండల వైస్ ఎంపీపీగా వైఎస్ఆర్‌సీపీ అభ్యర్థి కన్నెమ్మ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గతంలో ఉన్న వైస్ఎంపీపీ ప్రభుత్వ ఉద్యోగం వచ్చి వెళ్లిపోవడంతో ఆ పదవికి గురువారం మండలపరిషత్ కార్యాలయంలో ఎన్నికలు నిర్వహించారు. అందరూ కోసల నగరం ఎంపీటీసీ కన్నెమ్మను ఏకగ్రీవంగా ప్రతిపాదించడంతో ఆమెకు వైస్ ఎంపీపీ పీఠం దక్కింది. ఈ సందర్భంగా శుక్రవారం కోసలనగరం గ్రామంలో ఆమెకు మాజీ మంత్రి రోజా అభినందనలు తెలిపారు వైస్ఎంపీపీని దుస్సాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విజయపురం మండలం వైఎస్ఆర్సిపి పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## వేలం పాటలో పంచాయతీకి రూ.3.88 లక్షల ఆదాయం

**కార్వే నగరం, మేజర్‌న్యూస్:** కార్వేటి నగరం మేజర్ పంచాయతీ శుక్రవారం జరిగిన బహిరంగ వేలంపాట ద్వారా పంచాయతీకి మూడు లక్షల 88 వేల రూపాయలు ఆదాయం వచ్చినట్లు పంచాయతీ కార్యదర్శి నాగరత్నమ్మ ఆధ్వర్యంలో బహిరంగ వేలంలో వారపు సంత రూ. 2,94,000, దినసరి కూరగాయల మార్కెట్ రూ. 32000 బస్టాండ్ రూ. 31500,జంతువధశాల రూ. 30500, మొత్తం రూ. 388000 గ్రామ పంచాయతీకి ఆదాయం వచ్చినది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి ధనజయ వర్మ, పంచాయతీ కార్యదర్శి సెల్వి, ఏ ఎస్ఐ ముని కృష్ణ, పంచాయతీ సిబ్బంది వేలం పాట దారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



## జనసేన పార్టీలో అనధికార చేరికలు చెల్లవు

**- జనసేన ఇంచార్జి వినూత**



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్ :** పట్టణంలో ఇటీవల కొంత మంది వైసీపీ కార్యకర్తలు. కాపునాడు నాయకులు గరికపాటి చంద్ర, దేపూరు భాస్కర్, పగడాల ప్రతాప్, పడగాల సుధాకర్, తలిసెట్టి బాలాజీ, సురేష్ బాబు, షేక్ మొహమ్మద్ బాషాలు తమ స్వార్థ ప్రయోజనాలు కోసం, తమ అక్రమ వ్యాపారాలను కాపాడుకోవడం కోసం, కబ్జా చేసిన స్థలాలు కాపాడు కోవడం కోసం వైసీపీ నుండి జనసేన పార్టీలో చేరామని తమకి తాము సొంత ప్రకటనలు చేసుకున్న విషయం నా దృష్టికి వచ్చింది. జనసేన పార్టీలో వారి చేరికలకు శ్రీకాళహస్తి నియోజకవర్గ ఇంఛార్జిగా నా అనుమతి కానీ నాకు ఎలాంటి సమాచారం కానీ లేదు. వారి చేరికలకి సంబంధించి జనసేన పార్టీ కేంద్ర కార్యాలయం నుండి కానీ, నియోజకవర్గ ఇన్చార్జి నుండి కానీ, జిల్లా కార్యాలయం జిల్లా అధ్యక్షుడు నుండి ఎలాంటి అధికారిక ప్రకటన లేదు. అని వినూత తెలిపారు. ఈ సందర్భంగా గరికపాటి చంద్ర, దేపూరు భాస్కర్, పగడాల ప్రతాప్, పడగాల సుధాకర్, తలిసెట్టి బాలాజీ, సురేష్ బాబు, షేక్ మొహమ్మద్ బాషా వారికి జనసేన పార్టీకి ఎలాంటి సంబంధం లేదు. వారికి వారు సొంతంగా జనసేన పార్టీలో చేరామని చెప్పడం అనదికారం. జనసేన పార్టీలో వారి చేరికలు చెల్లవు. శ్రీకాళహస్తి నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు, జనసైనికులు, వీర మహిళలు, ప్రభుత్వ అధికారులు ప్రజలు ఈ సమాచారాన్ని గమనించలని కోరారు.

# మాంబట్టు పంచాయతీలో పచ్చదనం - పరిశుభ్రత

**తడ, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని మాంబట్టు పారిశ్రామిక వాడలో టాటా కెమికల్స్ సంస్థ పర్యావరణ పరిరక్షణకు ప్రత్యేకంగా కృషి చేస్తోంది. పచ్చదనం పెంపొందించడం, పరిశుభ్రతను మెరుగు పరచడం ద్వారా గ్రామ ప్రజలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించాలనే లక్ష్యంతో సంస్థ పలు సామాజిక బాధ్యతా కార్యక్రమాలను చేపడుతోంది. ఈ క్రమంలో పెద్ద మాంబట్టు పంచాయతీలో టాటా కెమికల్స్ ఆధ్వర్యంలో పచ్చదనం - పరిశుభ్రత కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పంచాయతీ సర్పంచ్ తోగురు రమణయ్య అధ్యక్షత వహించగా, టాటా కెమికల్స్ సైట్ హెడ్ రవి హొసూరు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, పచ్చదనం పెంపొందించడం ద్వారా భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించవచ్చని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా ఒక మొక్క నాటి, దాన్ని సంరక్షించాల్సిన అవసరం ఉందని ఆయన సూచించారు. కార్యక్రమంలో భాగంగా టాటా కెమికల్స్ ప్రతినిధులు, గ్రామస్థులు కలిసి సుమారు 150 మొక్కలను నాటారు. అనంతరం మొక్కలకు నీరు పోసి వాటి సంరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. పరిశుభ్రతపై అవగాహన కల్పించేందుకు మురుగు కాలువల శుభ్రత, చెత్త సేకరణకు ప్రత్యేక చర్యలు చేపట్టారు. గ్రామ ప్రజలు ఈ కార్యక్రమానికి విశేష స్పందన చూపించి, పరిశుభ్రత పరిరక్షణలో తమ సహకారం అందిస్తామని తెలిపారు. పర్యావరణ పరిరక్షణ, గ్రామాల అభివృద్ధికి టాటా కెమికల్స్ సంస్థ చేపడుతున్న ఈ విధమైన కార్యక్రమాలు స్థానికంగా మంచి ఆదరణ పొందుతున్నాయి.

గ్రామ ప్రజలు ఈ ప్రయత్నాలను అభినందిస్తూ, మరిన్ని పచ్చదనం కార్యక్రమాలు చేపట్టాలని కోరుతున్నారు. పరిశుభ్రత, హరిత పరిసరాల ప్రాధాన్యతను ప్రతి ఒక్కరూ గుర్తించి, ఈ లక్ష్యాన్ని సాధించేందుకు భాగస్వామ్యం కావాలని గ్రామ పెద్దలు సూచించారు. ఈ కార్యక్రమం ద్వారా మాంబట్టు గ్రామం మరింత పచ్చదనంతో కళకళలాడుతుందని ప్రజలు ఆశిస్తున్నారు.










## ఘనంగా కుప్పం ఇంజనీరింగ్ కాలేజీ సెక్రటరీ ఎన్.సాగర్ రాజ్ జన్మదిన వేడుకలు

**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పం ఇంజనీరింగ్ కాలేజీ సెక్రటరీ ఎన్ సాగర్ రాజ్ జన్మదిన వేడుకలును కుప్పం ఇంజనీరింగ్ కాలేజీలో శుక్రవారం నాడు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమములో అయన మాట్లాడుతూ బిసిఎన్ విద్య సంస్థలలో పనిచేస్తున్న బోధన, బోధనేతర సిబ్బంది తనపై చూపిస్తున్న ప్రేమ, ఆప్యాయత ఎంతో విలువైనదని తెలిపారు.తమ విద్యాసంస్థలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థుల అభ్యున్నతికి నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. బిసిఎన్ విద్య సంస్థలలో చదువుకోని ఎంతోమంది విద్యార్థులు ప్రముఖ కార్పొరేట్ సంస్థలలోను, ప్రభుత్వరంగా సంస్థలలోను పనిచేయుచున్నారని, దేశ విదేశాలలో ఉన్నత పదవులు నిర్వహిస్తున్నారని, ఇది తనకు ఎంతో గర్వంగా ఉన్నదని తెలిపారు.అనంతరం సాగర్ రాజ్ తన జన్మదినాన్ని పునస్కరించుకొని కేక్ కట్ చేసి సిబ్బందికి పంచిపెట్టారు. బిసిఎన్ విద్యాసంస్థలో పనిచేయుచున్న బోధన, బోధనేతర సిబ్బంది ఆయనను గజమాలతో సత్కరించారు.ఈ సందర్భంగా తన జన్మదినోత్సవాన్ని పునస్కరించుకొని కుప్పం ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలుర వసతి గృహానకు ఆర్ ఓ ప్లాంట్ (వాటర్ ప్యూరీఫైర్) ప్రభుత్వ బాలికల కళాశాల వసతిగృహానకు ఆర్ ఓ ప్లాంట్ వాటర్ ప్యూరీఫైర్ మరియు నీటి సంపు మోటర్ ఆయన వితరణ చేసారు. కుప్పం గవర్నమెంట్ హాస్పిటల్, కుప్పం డిగ్రీ కాలేజీ ఆధ్వర్యములో రక్తదాన కార్యక్రమమును నిర్వహించారు. కుప్పం గవర్నమెంట్ హాస్పిటల్ డాక్టర్ హరిప్రియ ఆధ్వర్యములో సుమారు 30 యూనిట్ ల రక్తాన్ని విద్యార్థులు దానం చేయడం జెరిగింది. అనంతరం నిర్వహించిన ఉగాది ఉత్సవ్ కార్యక్రమములో సాగర్ రాజ్ ఉత్సహంగా పాల్గొని విద్యార్థులకు తెలుగు సంవత్సర శుబాకాంక్షలు తెలియజేసారు. అనంతరం విద్యార్థులు సంగీత, సాహిత్యాలతో అలరించారు. ఈ కార్యక్రమములో బిసిఎన్ విద్యాసంస్థల చైర్మన్ బి.సి నాగరాజ్, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా.ఎస్ .భాస్కరన్, డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ సుధారాణి నర్సింగ్ కాలేజీ ప్రిన్సిపాల్ విమల జోసెఫ్, వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## 214 అర్జీలు పరిష్కారం



**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** మండల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ఇటీవల మండలంలోని అన్ని పంచాయతీలలో గ్రామ రెవెన్యూ సదస్సులను నిర్వహించారు. శుక్రవారం స్థానిక మండల తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ వెంకటరమణ విలేకరులతో మాట్లాడుతూ గ్రామ రెవెన్యూ సదస్సులలో మండలం పూర్తిగా 234 ఎన్నికలు వచ్చాయన్నారు. వాటిలో 214 పూర్తిస్థాయిలో పరిష్కరించామని మిగిలిన 24 వినతులను కూడా తొలి తెగతిన పరిష్కరిస్తామని తెలియజేశారు.

## కె.సి మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రిలో ఉచితంగా షుగర్, బీపీ పరీక్షలు



**కుప్పం, మేజర్‌న్యూస్:** పట్టణంలోని బై పాస్ రోడ్డు, కమతమూరు క్రాస్‌లో ఉన్న కె.సి మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ నందు ఏప్రిల్ 2 వ తేదీ నుండీ 17 వ తేదీ వరకు ఉచితంగా షుగర్, ఎఫ్‌బిఎస్, పిబిఎస్ రక్త పరీక్షలను ఉచితంగా నిర్వహించనున్నట్లు కె.సి ఆసుపత్రి ఛైర్మన్ డాక్టర్ మంజునాథ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కావునా కప్పం నియోజకవర్గంలోని ప్రజలు ఈ సువర్ణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అయన కోరారు. వివరాల కొరకు 8090905900 నంబర్‌కు కాల్ చేసి పూర్తీ వివరాలు తెలుసుకోవచ్చుని తెలిపారు.

## ట్రాన్స్‌ఫార్మర్ కాపర్ కాయిల్ చోరీ



**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** మండలంలోని రాజుపల్లి పంచాయతీ సోన్నేపల్లి - చీమనపల్లి గ్రామం వద్ద గుర్తు తెలియని వ్యక్తులు ట్రాన్స్ఫార్మర్‌లో ఉన్న కాపర్ కాయిల్‌ను తీసివేసి ట్రాన్స్ఫార్మర్ యధా స్థితిలో బిగించినట్లు బాధితుడు విలేకరులకు తెలిపారు. పుంగనూరు నుండి బైరెడ్డిపల్లి ౯ పోవు రోడ్డు పక్కన సోన్నేపల్లికి చెందిన బాబు, చీమనపల్లికి చెందిన అక్బర్, అహ్మద్ బాషాలకు చెందిన విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లో గురువారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు ట్రాన్స్ఫార్మర్ లో ఉన్న కాపర్ కాయిల్ చాకచక్యంగా తీసివేసి తిరిగి ట్రాన్స్ఫార్మర్ యధా స్థితిలో బిగించారని బాధిత రైతులు తెలిపారు. ట్రాన్స్ఫార్మర్‌లో కాపర్ వైర్లు చోరీ చేసిన వ్యక్తులను ఆచూకీ కనుక్కొని న్యాయం చేయాలని బాధిత రైతులు కోరుచున్నారు.

## ఆలయాల్లో హుండీలు చోరీ

**తడ, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కారిజాత గ్రామంలో గురువారం అర్ధరాత్రి శ్రీ సీతారాముల దేవస్థానం మరియు వెంకటేశ్వర స్వామి ఆలయాలు గుర్తు తెలియని దుండగులు హుండీలను పగలగొట్టి నగదును అపహరించుకుని వెళ్లారు. ఓ ఆలయానికి సంబంధించి హుండీని దూరంగా వదిలేసి పరారైనట్లు గ్రామస్తులు తడ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో తడ ఎస్సై కె కొండప్ప నాయుడు తన సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.





## న్యాయస్థానం భవన నిర్మాణానికి సహకరించండి



**కుప్పం, మేజర్ న్యూస్ :** కుప్పం పట్టణంలోని న్యాయస్థానం భవనాన్ని పునర్మించాలని భవన నిర్మాణ కమిటీ అధ్యక్షులు బి.ఆర్ అమర్నాథ్ తెలిపారు. ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రష్టి నారా భువనేశ్వరి కుప్పం పర్యటనలో భాగంగా 3 వ రోజు ఆయన మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలోని న్యాయస్థానం శిధిలావస్థకు చేరిందని తెలియజేస్తూ, స్థానికంగా న్యాయస్థాన చరిత్రను, ప్రజలకు అందిస్తున్న సేవలను ఆమెకు సవివరంగా తెలియజేశారు. అలాంటి భవనాన్ని పునర్నిర్మించి, న్యాయస్థానానికి అధునాతన భవన సౌకర్యాన్ని కల్పించడానికి సహకరించాలని విన్నవించుకున్నారు.

## బోయకొండ గంగమ్మకు రాహుకాల అభిషేకం



**చౌడేపల్లి రూరల్ మేజర్‌న్యూస్:** శక్తి స్వరూపిణి బోయకొండ గంగమ్మకు శుక్రవారం రాహుకాల అభిషేకాన్ని సాంప్రదాయపద్ధంగా నిర్వహించారు ఉదయాన్నే అమ్మవారిని అర్చకులు వేద పండితులు వివిధ జలాధి పుష్పాలతో అభిషేకం ప్రత్యేక అలంకరణ గావించారు రాహుకాల సమయంలో అమ్మవారికి విశేష అభిషేకం నిర్వహించారు. రాహుకాల అభిషేకంలో అధిక సంఖ్యలో దంపతులు హాజరయ్యారు. అనంతరం పాత కళ్యాణ కట్టలో ఉచిత అన్న ప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించారు అన్నదానానికి పలమనేరు కు చెందిన నవీన్ అతని మిత్రబృందం కూరగాయలను విరాళంగా అందించారు. ఏకాంబరం ఆలయ అధికార సిబ్బంది భక్తులకు సేవలు అందించారు.

## ప్రతి సంఘ సభ్యురాలు వివరాలను యాప్ ద్వారా నమోదు చేయాలి



**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** మండలంలోని ప్రతి సంఘంలోని సభ్యురాల వివరాలను యాప్ ద్వారా విధిగా నమోదు చేయాలని డిఆర్డిఏ ఏపీడి ప్రభావతి అన్నారు. మండల మహిళా సమైక్య నందు 2025-26 సంవత్సరం నకు వార్షిక క్రెడిట్ మరియు జీవనోపాదుల ప్రణాళిక మీద రెండవ రోజు శుక్రవారం యానిమేటర్లకు మరియు వివోఏలకు శిక్షణ కార్యక్రమమునకు ముఖ్యఅతిథిగా డిఆర్డిఏ అడిషనల్ ప్రాజెక్ట్ డైరెక్టర్ ప్రభావతి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఒకటవ తేదీ నుంచి 8వ తేదీ లోపు ప్రతి మహిళ వివరాలను పూర్తి చేయాలని గుర్తు చేశారు. యాప్ ద్వారా నమోదు చేయటం పై అవగాహన కల్పించారు. ఏపిఎం గురుమూర్తి మాట్లాడుతూ మండలంలో 835 మహిళా స్వయం సహాయక సంఘాలలో సుమారు 8516 మంది సభ్యులు ఉన్నారని చెప్పారు. యాప్ ద్వారా సభ్యుల అవసరాలకు అనుగుణంగా ఆర్థిక అవసరాలు నమోదు చేయటానికి ప్రతి ఐదు సంఘాలకు ఒక యానిమినేటర్ ఉన్నారని చెప్పారు. కార్యక్రమంలో సీసీలు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

## పొదుపు సంఘం సభ్యులకు సన్మానం



నాయుడుపేట, మేజర్‌న్యూస్: నాయుడుపేటలోని విశ్రాంత ఉద్యోగుల భవనంలో జేజీపాల్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో మహిళా ఉగాది పురస్కారాలు అందజేశారు. నాయుడుపేటలోని విశ్రాంత ఉద్యోగుల భవనంలో జేజీపాల్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ వ్యవస్థాపకురాలు అడపాల ప్రమీలాదేవి ఆధ్వర్యంలో మహిళా ఉగాది పురస్కాలను నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని పలువురు మహిళా వైద్యురాళ్లతో పాటు పొదుపు సంఘాల సభ్యులను శాలువాలతో సత్కరించి మెమోంటోలు అందజేశారు. ఈ కార్యక్రమంలో రోటరీక్లబ్ అధ్యక్షులు పెసల జయరాజగోపాల్, విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షులు పీడీ ఉదయ్‌శంకర్, సంఘ నాయకులు పేర్నాటి వెంకటేశ్వర్లు, ఆదవరం నాగూరయ్య, బట్టా సుబ్రమణ్యం యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ సామాజిక తనిఖీ గ్రామ సభ



**ఓజిలి, మేజర్‌న్యూస్:** స్వర్ణ గ్రామాల సాధనలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కీలక పాత్ర పోషిస్తుందని గ్రామాల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పను లకు రూపొందించుకుని వాటికి సంబంధించి ప్రణాళిక రూపకల్పనకు గ్రామసభ నిర్వహించడం జరిగిందని, గ్రామీణ ఉపాధి హామీ పథకం గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కూటమి ప్రభుత్వంలో ప్రజల ఎన్నో సంక్షేమ పథకాలు అందుతున్నాయని తెలుగుదేశం పార్టీ నాయకులు డాక్టర్ దార అంకయ్య పేర్కొన్నారు. మండలంలోని కురుగొండ గ్రామంలో ఉపాధి హామీ చట్టం సామాజిక తనిఖీల ప్రత్యేక గ్రామ సభ శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అంకయ్య పాల్గొన్నారు. గత సంవత్సరంలో గ్రామంలో చేసినటువంటి పనులను గ్రామసభ ద్వారా ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## భవిత కేంద్ర విద్యార్థులకు ఉపకరణాలు ప్రదానం



**రొంపిచెర్ల మేజర్‌న్యూస్:** భవిత కేంద్రంలో చదువుకుంటున్న విద్యార్థులకు ఉపకరణాలను సర్వ శిక్షా అభియాన్ పీవో వెంకటరమణ చేతుల మీదుగా పంపిణీ చేసినట్లు ఉపాధ్యాయురాలు ఎన్.అమ్ములు శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దివ్యాంగుల పిల్లల కోసం ప్రభుత్వం వివిధ రకాల ఉపకరణాలు మంజూరు చేసిందన్నారు. రొంపిచెర్ల కు చెందిన ఇద్దరు పిల్లలకు వినికిడి యంత్రాలు, ఒక బ్యాటరీ సైకిల్, ఒక రోల్ టర్న్ పరికరాలను పిల్లల తల్లిదండ్రుల సమక్షంలో ఉచితంగా అందజేయడం జరిగిందని తెలిపారు. ఈ ఉపకరణాలను పిల్లలు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

# టీచర్ల ప్రొవిజనల్ సీనియారిటీ జాబితాను సవరించండి

### - ఎస్ టీ యు నాయకుల డిమాండ్



**చిత్తూరు ప్రతినిధి, మేజర్ న్యూస్:** ఉమ్మడి చిత్తూరు జిల్లా లోని టీచర్ల ప్రొవిజనల్ సీనియారిటీ జాబితాల్లో, అసంబద్ధతలు తొలగించి,టీచర్లలో నెలకొన్న ఆందోళనకు తెర దించాలని ఎస్టియు చిత్తూరు జిల్లా శాఖ కోరింది. ఈ మేరకు, ఎస్ టి యు చిత్తూరు జిల్లా శాఖ అధ్యక్షులు .మదన్ మోహన్ రెడ్డి, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు గంటా మోహన్, రాష్ట్ర కార్యదర్శి హేమచంద్ర రెడ్డి, రాష్ట్ర ఆర్థిక కమిటీ సభ్యులు మునప్ప మొదలి శుక్రవారం సాయంత్రం జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో డిఇఓ వరలక్ష్మిని కలసి వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,సీనియారిటీ జాబితాల్లో పొరబాట్లు ఎక్కువగా ఉన్నాయని,,తాము టిఐఎస్ ద్వారా ఇచ్చిన సమాచారానికి భిన్నంగా జాబితాల్లో వివరాలు వుండడంతో టీచర్లు ఆందోళనకు గురవుతున్నారనీ తెలిపారు. మెరిట్ ,ర్యాంకు ప్రాతిపదికన సీనియారిటీ జాబితా లు రూపొందించాల్సి ఉండగా... తద్విరుద్ధంగా జాబితాలు ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఎవరో చేసిన పొరపాట్లకు టీచర్లు పాఠశాలలు వదిలి డి ఈ ఓ కార్యాలయం చుట్టూ తిరగాల్సి రావడం ఇబ్బందిగా మారుతోందని తెలిపారు. ప్రస్తుతం విద్యా సంవత్సరం చివరి భాగంలో పరీక్షలు, సిలబస్, ప్రత్యేక తరగతులు,వార్షికోత్సవాల నిర్వహణ తదితర కార్యక్రమాల్లో తీరిక లేకుండా గడుపుతున్న ఉపాధ్యాయులకు ముఖ్యంగా మహిళా టీచర్లు, అనారోగ్యంతో వున్నవారు కార్యాలయాల చుట్టూ అనివార్యంగా తిరగాల్సి రావడం వ్యయ ప్రయాసలకు గురిచేస్తుందని తెలిపారు. ఎంఈఓ లకు హెడ్మాస్టర్లకు ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి దిశా నిర్దేశం చేయాలని అనంతరం సీనియారిటీ జాబితాలకు సంబంధించిన అప్పీల్లను,ఆయా మండల ఎం ఆర్ సి కేంద్రాల్లోనే సమర్పించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. 2002, 2008, 2012 తదితర డీఎస్సీ ల ద్వారా నియమితులైన టీచర్లకు ఒకే జాయినింగ్ తేదీ ఉండే విధంగా ఆదేశాలు జారీ చేయాలని కోరారు.డీఈఓ వరలక్ష్మి స్పందిస్తూ, తమకు అందుబాటులో ఉన్న రికార్డుల మేరకు జాబితాలను ప్రాథమికంగా తయారుచేసి విడుదల చేశామని తెలిపారు. ఏ ఒక్క టీచరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, టీచర్ల అప్పీల్స్ అన్నింటిని పరిగణనలోకి తీసుకుని, తుది సీనియారిటీ జాబితాలు విడుదల చేస్తామని తెలిపారు. అలాగే పదవ తరగతి మూల్యాంకనం జరగబోవు కేంద్రంలో ఉపాధ్యాయులకు తగిన సౌకర్యాలు ఏర్పాటు చేయాలని, దీర్ఘకాలిక అనారోగ్య కారణాలతో బాధపడుతున్న ఉపాధ్యాయులకు, 58 సంవత్సరాలు వయసు నిండిన ఉపాధ్యాయులకు మూల్యాంకన్న విధులు నుండి మినహాయింపు ఇవ్వాలని ఎస్ టి యు జిల్లా శాఖ పక్షాన కోరడమైనది. ఈ కార్యక్రమంలో ఎస్ టి యూ రాష్ట్ర కార్యదర్శి రామచంద్రారెడ్డి, రాష్ట్ర ఆర్థిక కమిటీ సభ్యులు మునప్ప మొదలి, సీనియర్ నాయకులు దేవరాజులు రెడ్డి , తిరుపతి జిల్లా ఎస్టియూ అసోసియేట్ ప్రెసిడెంట్ మని కృష్ణమ నాయుడు, ఆర్థిక కార్యదర్శి కటారి మోహన్ సంఘ నాయకులు మురళీ కృష్ణ, మల్లికార్జున్, వినోద్, వాసు బాబు రెడ్డి, నారాయణస్వామి, లింగయ్య యాదవ్ రాజేష్, గణపతి, సుబ్రహ్మణ్యం పిళ్ళై, గుణశేఖరన్, రంగనాథం, ఢిల్లీ ప్రకాష్, మధుబాబు, భువనేశ్వర్ రెడ్డి, శివలింగం, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## చరవాణిని దూరం పెట్టండి చదువుకు దగ్గరవ్వండి - జూలియన్ రాజు

**రేణిగుంట, మేజర్ న్యూస్:** నేటి విద్యార్థులు చరవాణికి దూరంగా ఉండి చదువు దగ్గర అవ్వాలని ఆషా స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు జూలియన్ రాజు కోరారు. శుక్రవారం రేణిగుంట మండలం జీవగ్రంలోని పీఎం హైస్కూల్ లోని విద్యార్థులకు చేయూత సోషల్ సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమంలో విద్యా సామాగ్రిని



పంపిణీ చేశారు. ఈ ముఖ్య కార్యక్రమానికి అతిథిగా ఆషా స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు జూలియన్ రాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భావితరాలు బాగుండాలని సదుద్దేశంతో ప్రభుత్వంతోపాటు అనేక స్వచ్ఛంద సంస్థలు విద్యార్థులకు అవసరమయ్యే కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు.పీఎం హైస్కూల్లో దేశ గర్వించదగ్గ వ్యక్తులు చదువుకున్నారని వారిని స్ఫూర్తిగా తీసుకొని విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నత శిఖరాలకు ఎదగాలని కోరారు. అనంతరం హై స్కూల్ హెచ్ఎం మేరీ జోన్స్ మాట్లాడుతూ చేయూత సోషల్ సర్వీస్ సొసైటీ వారు పరీక్షల సమయంలో విద్యార్థులకు అవసరమయ్యే విద్యా సామాగ్రిని అందించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో చేయూత సోషల్ సర్వీస్ కార్యదర్శి శ్రీనివాసులు, ఉపాధ్యాయులు కె. పి సుభాకర్, హైమావతి, ఆనంద్, ప్రసన్న విద్యార్థులు పాల్గొన్నారు.

### రేణిగుంట పంచాయతీలో

# విచారించి అవినీతి బయట పెడతా

**- విచారణ అధికారి సురేష్ నాయుడు**
**- అవినీతి పాల్పడ్డ వారిపై చర్యలు తప్పవు**
**- పంచాయతీలో అవినీతిని బయటపెట్టండి : టిడిపి నాయకుడు డీపీ**

**రేణిగుంట, మేజర్‌న్యూస్:** రేణి గుంట పంచాయతీలో గత ప్రభుత్వం నాటి నుండి భారీగా అవినీతి చోటుచేసుకుందని పలువురు పంచాయతీరాజ్ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయడంతో ప్రభుత్వం డిఎల్‌పిఓ సురేష్ నాయుడును విచారణ అధికారిగా నియమించారు. ఈ నేపథ్యంలో శుక్రవారం రేణిగుంట గ్రామపంచాయతీ కార్యాలయానికి చేరుకున్న డిఎల్‌పిఓ ప్రభు రెడ్డి, విచారణ అధికారి సందర్శించి కార్యాలయంలో పలు రికార్డులను స్వాధీనం చేసుకున్నారు. ఈ నేపథ్యంలో సూర్య దినపత్రికలో వచ్చిన కథనానికి కూడా స్పందిస్తూ టిడిపి నాయకులు క్లస్టర్ ఇంచార్జ్ డి. పుష్ప నాదం



ప్రభుత్వం ఏర్పడిన నాటినుండి ప్రజల తాగునీటి అవసరానికి తెలుగు గంగ పైపులైన్లు మరమ్మతులు పనులు చేపట్టాను, ఆ పనులకు సంబంధించి మూడు లక్షల యాభై వేల రూపాయలు బిల్లులు చెల్లించకుండా పంచాయతీ కార్యదర్శి కాలయాపన వేధిస్తున్నాడని ఫిర్యాదు చేశారు. అదేవిధంగా గత ప్రభుత్వ హయాంలో ఏం బుక్కులు అనేవి ఏవీ లేకుండా సుమారు కేవలం ఓచర్ల తోనే ఒక కోటి యాభై లక్షల రూపాయలు విత్ డ్రా చేశారని, దీనిపై కూడా సమగ్ర విచారణ చేపట్టాలని కోరారు. అనంతరం ప్రత్యేక అధికారి మాట్లాడుతూ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు విచారణకు రావడం జరిగింది. దీనిపై పూర్తి స్థాయిలో విచారణ చేపట్టి ఉన్నతాధికారులకు నివేదిక అందిస్తానని తెలిపారు.

# శక్తి యాప్‌పై మహిళలకు అవగాహన కల్పించండి

**జిల్లా ఎస్పీ మణికంఠ చందోలు**

**చిత్తూరు క్రైమ్, మేజర్‌న్యూస్:** శక్తి యాప్‌పై మహిళలకు విద్యార్థులకు అవగాహన కల్పించాలని జిల్లా ఎస్పీ మణికంఠ చందోలు పోలీసు సిబ్బందిని ఆదేశించారు. ఇందులో భాగంగా శుక్రవారం శక్తి టీం నోడల్ అధికారి అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ ఇంచార్జ్ అడ్మిన్ ఎస్. ఆర్.రాజశేఖర్ రాజు పర్యవేక్షణలో సితమ్స్ ఇంజనీరింగ్ కాలేజ్, సావిత్రమ్మ డిగ్రీ కాలేజ్ నందు మహిళా డిఎస్పీ విజయశేఖర్ విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ మహిళల భద్రత కోసం ప్రభుత్వం ప్రారంభించిన శక్తి యాప్ అత్యవసర సమయంలో ఎంతో ఉపయోగపడుతుందని వివరించారు. అత్యవసర సమయంలో ఒకే ఎస్ఓఎస్ బటన్ ప్రెస్ చేయగానే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం చేరుతుంది. ఈ యాప్ అత్యవసర పరిస్థితుల్లో మహిళలకు తక్షణ సహాయం అందించేందుకు ఉపయోగపడుతుందని అధికారులు తెలిపారు.

ప్రమాదకర పరిస్థితుల్లో యాప్ ద్వారా పోలీసులకు సమాచారం చేరవేయడం, కుటుంబ సభ్యులకు సమాచారం అందించడంతో పాటు, అత్యవసర సేవలు అందించేందుకు ఇది ఎంతో మేలైన సాధనమని పేర్కొన్నారు. "ప్రతీ యువతి, మహిళా శక్తి యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవడం చాలా అవసరం. అత్యవసర సమయంలో ఇది మన రక్షణకు ఎంతో ఉపయోగకరంగా మారుతుందని" మన భద్రత మన చేతుల్లోనే ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా ఎస్ఐ నాగ సౌజన్య, కాలేజి సిబ్బంది, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



# ప్రశాంతంగా ముగిసిన జన (పోలేరమ్మ) జాతర

## భక్తుల ఇక్కట్లు... జోరుగా జూదం



**గూడూరు, మేజర్‌న్యూస్:** భక్తుల ఆనందోత్సాహాల మధ్య పోలేరమ్మ జాతర ప్రశాంతంగా ముగిసింది. డివిజన్ పరిధిలోని తూర్పుకనుపూరు గ్రామంలో ఈనెల 25న ప్రారంభమైన జాతర శుక్రవారం పోలేరమ్మను సాగనంపడంతో ముగిసింది. దేవదాయ శాఖ, ఫెస్టివల్ కమిటీ సమన్వయంతో జాతర ప్రశాంతంగా ముగిసింది. నాలుగు రోజులు నిర్వహించిన పోలేరమ్మ జాతరకు దాదాపు 10లక్షల మంది భక్తులు దర్శించుకుని మొక్కులు చెల్లించుకుని ఉంటారని నిర్వాహకులు అంచనా వేశారు. పోలేరమ్మ గుడి వద్ద స్థానికులు సంప్రదాయ విధానంలో చేసిన కార్యక్రమాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. గొల్లల వేడుకలు, మాదిగల సంప్రదాయ వాయిధ్యాలు, కోలాటాలు, వీరతాళ్ల నృత్యాలతో యాదవుల సయ్యాటలు ప్రముఖంగా చెప్పవచ్చు. అదేవిధంగా మూడు రోజులు అంకమ్మ గురునాధస్వామిల గ్రామోత్సవాలు, సంతానం లేని మహిళల మొక్కులు చెల్లించుకునేందుకు ఉయ్యాల సేవలో పాల్గొనడం ప్రధానంగా ఆకట్టుకున్నాయి. ముత్యాలమ్మ దేవస్థానం వద్ద ప్రత్యేక దర్శన ఏర్పాట్లు గుడి చుట్టూ ప్రదక్షిణలు చేసే చిన్నారులు వేప మండలు ఈగల్ల కుండలు నెత్తిన పెట్టుకుని ప్రదక్షిణలతో మొక్కులు చెల్లించుకోవడం విశేషం. ఈ ప్రాంత ప్రజలు అమ్మతల్లి(చికిన్‌ఫాక్స్) పోస్తే అమ్మవారికి మొక్కులు ఈ విధంగా చెల్లించుకోవడం విశేషం. శుక్రవారం వేకువ జామున ముత్యాలమ్మ దేవస్థానం పక్కనే గౌడ్ తాడిచెట్టకు అప్పటికప్పుడు గీసి కల్లుతీసి పోలేరమ్మకు నైవేద్యంగా పెట్టే కార్యక్రమం ఆకట్టుకుంది. భక్తజన సంద్రమైన జాతర గ్రామంలో పోలీసుల అత్యుత్సాహం భక్తులను ఇక్కట్లు పాల్చేసినట్లు ఆరోపణలు వచ్చాయి. ప్రధానంగా ముత్యాలమ్మ దేవస్థానంలో దర్శన ఏర్పాట్లలో నిర్వాహకులు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని ఏర్పాట్లు చేసినా ప్రత్యేక విధుల పేరుతో నియమించిబడిన పోలీసులు భక్తులతోపాటు నిర్వాహకులను చికాకు పెట్టడం విశేషం. పోలీసు అధికారులు సైతం వీరి వ్యవహార శైలి కారణంగా ఇబ్బందికర పరిస్థితులు ఎదుర్కొన్నట్లు సమాచారం. ఇదే సమయంలో కొందరు రక్షక భటుల కనుసన్నల్లో జాతర గ్రామంలో జూదం విచ్చల విడిగా సాగడం పలువురు భక్తులు మోసపోయి ఇబ్బందులు పడ్డట్లు తెల్సింది. చిల్లకూరు గొర్రెల సంత వద్ద వేసే జూదగాళ్లు ఇక్కడా ఆ పరిచయాలతో నిర్వహించినట్లు తెల్సింది. జాతరకు ముందు వారంలోనే గొర్రెల సంత వద్ద జూదం నిర్వాహకుల మోసంకు గురై దాదాపు రూ.20 వేలు కోల్పోయిన రైతు తీవ్ర ఆందోళన చేయడంతో సర్దుబాటు చేసిపంపేసినట్లు సమాచారం. అది మరవక మునుపే ఆ నిర్వాహకులే జాతర గ్రామంలో కూడ భక్తులను కొల్లగొట్టేందుకు పెద్ద ఎత్తున నిర్వహించినా పోలీసులు చూసీచూడనట్లు వ్యవహరించడం వెనుక పెద్ద మొత్తంలో చేతులు మారినట్లు ఆరోపణలు ఉన్నాయి. జాతర గ్రామంలో బంగారునగలు దొంగతనాలు కూడ చోటు చేసుకోవడంతో నిఘా డొల్లతనం బయట పడింది. జాతర గ్రామంలో భక్తులు ఇక్కట్లు పడకుండా త్రాగునీరు, పారిశుద్ధ్యం, ఆరోగ్య శిబిరాలు ఏర్పాటు చేయడం నిర్వాహణ పట్ల భక్తులు సంతృప్తి వ్యక్తం చేశారు. రహదారులు అస్తవ్యస్తంగా ఉన్నా రాకపోకలతను నియంత్రించడంలో పోలీసులు సఫలీకృతం కావడం పెద్ద ఉపశమనంగా చెప్పవచ్చు. మొత్తంమీద చెదురు మదురు సంఘటనలు మినహా పోలేరమ్మ జాతర ప్రశాంతంగా ముగియడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.



జూదం ఆడుతున్న దృశ్యం

# ఏపీలో నూతన అంగన్వాడి కేంద్రాలను నిర్మించండి

**సానుకూలంగా స్పందించిన కేంద్ర ప్రభుత్వం**

**1840 నూతన అంగన్వాడి కేంద్రాల ఏర్పాటుకు తక్షణ చర్యలు**

**30 కోట్ల రూపాయలను విడుదల చేసిన ఎన్డీఏ సర్కార్**

**చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు**



**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** స్వర్ణాంధ్రా వైపు అడుగులేస్తున్న ఆంధ్రప్రదేశ్లో, నూతనంగా అంగన్వాడీ కేంద్రాలను ఏర్పాటు చేసి ఏపీ సర్వతోముఖాభివృద్ధికి తోడ్పాటును అందించాలని.. కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు. ఆయన విన్నపాన్ని మన్నించిన ఎన్డీఏ సర్కార్ తక్షణమే స్పందించి, ఆంధ్రప్రదేశ్లో నూతనంగా 1840 అంగన్వాడి కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపట్టిందని, ఇందుకుగాను రూ.30కోట్ల నిధులను వెంటనే విడుదల చేసినట్లు ఆయన తెలిపారు. ఢిల్లీ పార్లమెంటులో జరుగుతున్న బడ్జెట్ సమావేశాలకు హాజరైన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ..శుక్రవారం ప్రశ్నోత్తరాల సమయంలో... ఆంధ్రప్రదేశ్లోని అంగన్వాడి కేంద్రాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని, అంగన్వాడి కేంద్రాల బలోపేతానికి కేంద్ర ప్రభుత్వం తీసుకున్న చర్యలేంటని వివరణ కోరుతూనే.., ఏపీలో నూతనంగా నిర్మించబోయే అంగన్వాడి భవనాల నిర్మాణానికి నిధులను మంజూరు చేయాలని కోరారు. దేశవ్యాప్తంగా 92 వేల అంగన్వాడి కేంద్రాలన్నాయని పేర్కొన్న ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు.., అప్గ్రేడేషన్ కోసం సగటు అంగన్వాడి కేంద్రాలలో సుమారు 6.5శాతం ఉందనీ, ఈవిధంగా ఏపి విషయాన్ని పరిశీలిస్తే 5 శాతం వెనుక బడిన విషయాన్ని ఆయన కేంద్ర మంత్రి దృష్టికి తెచ్చారు. అదేసమయంలో ఆంధ్రప్రదేశ్లోని అంగన్వాడి కేంద్రాలలో మౌలిక సదుపాయాలు కూడా అంతంత మాత్రమే ఉన్నాయనీ, అక్కడ పనిచేసే సిబ్బంది చాలీచాలనీ జీతాలతో విధులను నిర్వర్తిస్తూ, తమ గోడును ఎవ్వరికి చెప్పాలో తెలియక సతమతమవుతున్నారని, సిబ్బంది దుస్థితిని కేంద్ర ప్రభుత్వానికి తెలియజేశారాయన, ఈ విషయాన్ని కేంద్ర ప్రభుత్వం పరిశీలించి, ఏపీలో అంగన్వాడి కేంద్రాల ఏర్పాటుకు సహకరించాలని ఆయన విన్నవించారు. ఇందుకు యూనియన్ మినిస్టర్ సానుకూలంగా స్పందించారు.. ఆంధ్రప్రదేశ్కు సంబంధించి సుమారు 864 అంగన్వాడి కేంద్రాలు ఆమోదించబడ్డాయని సమాధానం ఇచ్చారు. మిషన్ పోషన్ ప్రారంభమైనప్పటి నుంచి మనరేగా పథకం ఆధ్వర్యంలో నిర్మాణాలు జరుగుతున్నాయని చెప్పారు. అట్టడుగు ఆరోగ్య సంరక్షణ, మౌలిక సదుపాయాలను కల్పించడమే ఈ పథకం ముఖ్య ఉద్దేశం అన్నారు.. అయితే మనరేగా పథకం కింద ఆంధ్రప్రదేశ్ కు నిధులను విడుదల చేయలేదని వివరించారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి ఎన్డీఏ సర్కార్ కట్టుబడి ఉందని యూనియన్ మినిస్టర్ ఉద్ఘాటించారు. అనంతరం ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు మాట్లాడుతూ. తాను లోకసభలో.., సభ ముందుంచిన అంశాలను పరిగణనలోకి తీసుకొన్న కేంద్ర ప్రభుత్వం.. తక్షణం స్పందించడమే కాకుండా ఆంధ్రప్రదేశ్లో నూతనంగా అంగన్వాడీ కేంద్రాలను నిర్మించేందుకు సుముఖత వ్యక్తం చేసిందని ఆయన తెలియజేశారు. అంతేకాకుండా నిధులను కూడా తక్షణం మంజూరు చేయడం ఎన్డీఏ సర్కార్ చిత్తశుద్ధికి నిదర్శనమని.. కొనియాడారు. సానుకూలంగా స్పందించిన కేంద్ర ప్రభుత్వానికి, ఆయన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తరపున ధన్యవాదాలు తెలిపారు.

# హంస వాహనంపై కోదండరాముడి అభయం





(మొదటిపేజీ తరువాయి)

'దాసోహం' అనే భావం కలిగించడానికే పరమహంస రూపానికి ప్రతీక అయిన హంసవాహనాన్ని స్వామివారు అధిరోహి స్తారు. ఈ కార్యక్రమంలో తిరుమల పెద్దజీయర్ స్వామి, చిన్నజీయర్‌స్వామి, డెప్యూటీ ఈవో నాగరత్న, పిఆర్ఓ (ఎఫ్ఏసి) కుమారి నీలిమ, ఏఈఓ రవి, సూపరింటెండెంట్ ముని శంకరన్, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ సురేష్, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

జనం కోసమే సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గదర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.
మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్త ంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.

కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232

ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116

## నేడుమహాజన సభ సమావేశానికి హాజరు కండి : మేనేజర్ సంకీర్తన శ్రీ



**చంద్రగిరి,మేజర్ న్యూస్:** మండలం, ఐతేపల్లి ప్రాధమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం లిమిటెడ్ కార్యాలయంలో 29 వ తేదీ శనివారం మహాజన సభ సమావేశానికి సభ్యులందరూ హాజరై సంఘ అభివృద్ధికి సహాయ సహకారాలు అందించాలని చంద్రగిరి డిసిసి బ్యాంకు మేనేజర్ సంకీర్తనశ్రీ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఐతేపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం లిమిటెడ్ యొక్కమహాజన సభసమావేశము విషయములను చర్చించి నిర్ణయములను తీసుకొనుటకు 29తేదీ శనివారం ఉదయం 11.00 లకు ఐతే పల్లిలోని సంఘ కార్యాలయంలో జరుగుతుందని, సంఘ సభ్యులు, సంబంధిత అధికారులు హాజరుకావలసినదిగా విలేకరుల సమావేశంలో తెలిపారు.

## ధర్మరాజుల ఆలయంలో ప్రత్యేక పూజలు



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** కార్వేటి నగరంలో వెలిసిన ద్రౌపతి సమేత ధర్మరాజు ఆలయంలో శుక్రవారం ఉదయం ఆలయంలో అభిషేకం ప్రత్యేక పూజలు, రాహుకాలం పూజలు, కుంకుమార్చనలు నిర్వహించారు. ఆలయం దర్శించుకున్న భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నగరికి చెందిన డాక్టర్ కే. నిహారికకు గ్రాడ్యుయేట్



**నగరి, మేజర్‌న్యూస్:** నగరి మున్సిపల్ పరిధిలో నున్నటి వంటి ఎల్ . కోదండరామన్ కుమార్తె డాక్టర్ కే. నిహారిక కంగుంధి కుప్పం పి ఈ ఎస్ మెడికల్, రీసెర్చ్ వైద్య కళాశాల నందు గ్రాడ్యుయేట్ పొందారు. ఈ సందర్భంగా తెలియజేసారు.

## ప్రమాదంలో గాయపడిన వ్యక్తిని అన్ని విధాలా ఆదుకోండి

28సీటీఆర్03

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** మండలంలోని సుద్ధగుంట గ్రామంనికి చెందిన మంగళపురి నరసింహులు ప్రతి సంవత్సరం తిరుమల తిరుపతి దేవస్థానం బ్రహ్మోత్సవాలకు కాంట్రాక్టర్ తరపున చలువ పందిర్లు రోజువారి కూలీలుగా పనిచేస్తుంటారు. కడప జిల్లా ఒంటిమిట్ట కోదండ రామాలయం దేవస్థానం నందు చలువ పందులు వేస్తుండగా జారీ పడినాడు మార్చి 18వ తేదీ రుయా హాస్పిటల్ లో అడ్మిట్ చేసినారు తరువాత వారు తగిన సౌకర్యాలు లేనందున బయట తీసుకెళ్లమన్నారు 21వ తేదీ స్విమ్స్ లో అడ్మిట్ చేసినారు వారు కేసు నమోదు చేసినారు ఇప్పటివరకు కాంట్రాక్టర్లు గాని మేస్త్రి గాని ఒంటిమిట్ట దేవాలయం సంబంధించిన అధికారులు గాని ఎవరు కూడా పట్టించుకోవడం లేదు కటుక పేదవాడు ఇతను పైన దయ చూపించి అధికారులు గానీ సంబంధిత మేస్త్రిలు కాంట్రాక్టర్లు గానీ ఆర్థికంగా ఆదుకొని సిమ్స్ లో ఉచిత వైద్యం తిరుమల తిరుపతి దేవస్థానం తరపున చేయాలని సుద్దుగుంట గ్రామ పెద్ద ఉసురిపాటి పద్మనాభం ఆవేదన వ్యక్తం చేశారు.



## పవర్ లూమ్ కార్మికులు ఎమ్మెల్యే గాలి భాను కు కృతజ్ఞత సభ ఏర్పాటు

**నగరి మేజర్ న్యూస్ :** నగరి మున్సిపల్ పరిధిలో నున్న ఏకాంబరం కుప్పం నందు భారీ సభ ఏర్పాటు చేశారు పవర్ లూమ్ కార్మికులకు 500 యూనిట్లు ఉచిత విద్యుత్ ప్రకటించినందుకు గాను కూటమి ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి చంద్రబాబు నా యుడు, ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్‌కు నగరిలో పవర్ లూమ్ కార్మికులు పెద్ద ఎత్తున కృతజ్ఞత సభ ఏర్పాటు చేశారు ఇందులో విశేషం ఏమిటంటే మహిళలు అధిక సంఖ్యలో ఈ కార్యక్ర మంలో పాల్గొనడం జరిగింది.



### ఏప్రిల్ నెలకు సంబంధించి 2,61,841 మందికి

# ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత ఫించను

**- రూ. 111.82 కోట్ల రూపాయలు పంపిణీ**

**- ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్లు ఏప్రిల్, 2025 ఒకటవ తేదీన లబ్ధిదారుల ఇంటి వద్ద పంపిణీ: జిల్లా కలెక్టర్ డా. వెంకటేశ్వర్**



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్లు ఏప్రిల్ 1 వ తారీఖున పంపిణీపై రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఉదయం 7.00 గంటల నుంచి లబ్ధిదారుల ఇంటి వద్దనే పెన్షన్ల పంపిణీ చేయాలని సచివాలయం సిబ్బందిని ఆదేశిస్తూ డిఎల్డిఓలను, ఎంపీడీవోలను, మున్సిపల్ కమిషనర్లను పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ ఎస్ ఆదేశించారు. శుక్రవారం పి.డి, డిఆర్డిఏ- వెలుగు, లీడ్ బ్యాంకు మేనేజరు, ఎంపీడీవో లు, మున్సిపల్ కమిషనర్లు, డిపిఓ తదితరులతో కలెక్టర్ టెలి కాన్ఫరెన్స్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అధికారులకు సూచిస్తూ ఏప్రిల్ 1 వ తారీఖున మంగళవారం పంపిణీ చేయవలసిన ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్ మొత్తాన్ని ఈ నెల మార్చి29 శనివారం నాడే సంబంధిత అధికారులు డ్రా చేసి సేఫ్ కస్టడీ లో ఉంచుకొని, ఏప్రిల్ 1 వ తారీఖున సిబ్బంది అందరూ ఉదయం 6.30 గంటల నుంచి పెన్షన్లు పంపిణీ కార్యక్రమం చేయుట కొరకు వారి పంపిణి ప్రదేశాలకి చేరుకొని ఉదయం 6.45 గం లకు యాప్ ఓపెన్ అయ్యాక పింఛను దారులకు పింఛన్లు పంపిణి చేపట్టాలని సూచించారు. ఏప్రిల్ 1 వ తేదీన ఎన్టీఆర్ భరోసా ఫించన్ల పంపిణీ పింఛనుదారు ఇంటినుండి ఖచ్చితంగా 300 మీటర్ల పరిధి దాటితే పని చేయదని, పింఛనుదారుల ఇంటివద్దనే పింఛను ఇవ్వాలని, ఏ కారణం చేతనైనా ఇంటివద్ద ఇవ్వడం కుదరక పోతే తగిన కారణాలను యాప్ నందు నమోదు చేయాలన్నారు. పింఛను దారులకు ముందుగా నమస్కారం పెట్టి గౌర వంగా పింఛను పంపిణీ చేయవలయునని ఆదేశించడమైనది. ఏ కారణం చేతనైనా పింఛను తీసుకోని లబ్ధిదారులకు 02.04.2025 తేదీ వరకు ఇంటి వద్దనే పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. జిల్లాలో ఏప్రిల్ నెలకు సంబంధించిన 2,61,841 మంది ఫించన్ దారులకు సుమారు 111.82 కోట్ల రూపా యలు పంపిణీ చేయనున్నామని, మంగళవారం అదే రోజు 100 శాతం ఫించన్ల పంపిణీ చేయా లని, దానికి అనుగుణంగా ఎంపీడీఓ మునిసి పల్ కమీషనర్లు పింఛను పంపిణీకి చర్యలు తీసు కోవాలన్నారు. ఏప్రిల్ నెల 1 వ తేదీన పెన్షన్ ఇస్తున్న విషయం ప్రతి ఫించన్ దారునికి వ్యక్తి గతంగా తెలియచేయాలని, అలాగే ఫించన్ పంపి ణీకి నిర్దేశించిన సిబ్బంది ఉదయం వారి పంపిణీ ప్రదేశానికి ఉదయం 6.30 గం.ల లోగా చేరు కుని తప్పకుండా ఆరోజు ఉదయం 7.00 గంట లకు పెన్షన్ల పంపిణీ ప్రారంభిం చాలన్నారు. ఎక్కడ కూడా ఏ ఒక్క పొరపాటు జరగకుండా ఫించన్లు పంపిణీ జరగాలని కలెక్టర్ ఆదే శించారు . ప్రతి పెన్షన్ పంపిణి చేయు అధికారి పెన్షన్ దారులతో గౌరవ ప్రదంగా వ్యవహరించాలని, అవినీతికి పాల్పడరాదని మరియు ఇంటి వద్దనే ప్రతి ఒక్కరికి పెన్షన్ అందజేయవలెనని తెలియజేశారు. ఎవరైనా దీనిని అతిక్రమించినచో క్రమ శిక్షణా చర్యలు తీసుకోబడునని జిల్లా కలెక్టర్ హెచ్చరించారు. అలాగే గత నెలలలో ఏదేని కారణంతో ఫించన్ తీసుకోని వారికి ఈ నెల పించన్ మొత్తంతో కలిపి పంపిణీ చేయాలని అన్నారు. కావున ఈ సమాచారం అందరికి తెలియచేయా లని మండల పరిషత్ అభివృద్ధి అధికారులను, మునిసిపల్ కమిషనర్లను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఫించన్ దారులకు అందరికీ IVRS విధానం పై వ్యక్తిగతంగా తెలియచేయాలని అన్నారు.

## సర్దుబాటు చార్జీలు రద్దు చేయాలి : విద్యుత్ కార్యాలయం వద్ద సిపిఎం ధర్నా

**పలమనేరు మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం సే కి ఒప్పందాన్ని స్టార్ మీటర్ సర్దుబాటు చార్జీలు రద్దు చేయాలని సిపిఎం నాయకులు డిమాండ్ చేశారు. స్థానిక విద్యుత్ కార్యాలయం వద్ద శుక్రవారం ఉదయం 11 గంటలకి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ కార్యదర్శి గిరిధర్ గుప్తా మాట్లాడుతూ....రాష్ట్ర ప్రభుత్వము స కి ఒప్పందాన్ని స్మార్ట్ మీటర్లు సర్దుబాటు చార్జీలు రద్దు చేయాలని ప్రజలపై మోపుతున్న భారాలను వెంటనే రద్దు చేయాలని ప్రతిపక్షంగా ఉన్న టిడిపి జనసేన కూటమి మేనిఫెస్టోలో విద్యుత్ చార్జీలను




నియంత్రస్తామని విద్యుత్ బిల్లులను తగ్గిస్తామని హామీ ఇచ్చినారు. వైసిపి ప్రభుత్వ పాలనలో ఐదేళ్లలో రకరకాల పేరుతో వేసిన 32 కోట్ల166 కోట్ల భారంతో బాధపడుతున్న రాష్ట్ర ప్రజలను ప్రతిపక్షంగా ఉన్న చంద్రబాబు 5ఏళ్ళు కరెంటు చార్జీలు పెరగబోవుని భావించారు.ఆదానీసే కి సోలార్ విద్యుత్ పై వైసిపి ప్రభుత్వము తప్పు దోవ పట్టిస్తుందని ప్రతిపక్షం ఉండగా నేటి ఆర్థిక శాఖ మంత్రులు పయ్యాల కేశవ్ వివరించారు. ఒక యూనిట్ కి విద్యుత్తు 1.99 పైసలు వైసిపి ప్రభుత్వం 2 రూపాయల 49 పైసలకు ఒప్పందం చేసింది ఆనాటి యువతరం పాదయాత్ర సందర్భంగా 2023 జూలై రెండో తేదీన( 144వ రోజు సందర్భంగా) నెల్లూరు స్టార్ మీటర్లని పగలగొట్టాలని నారా లోకేష్ పిలుపునిచ్చారు. పుండు పై కారం చెల్లినట్టుగావ్యవసాయం పంపు సెట్ స్టార్ మీటర్లని దానిని పగలగొట్టాలని వారే ఉపన్యాసాలు ఇచ్చారు. అనంతరం ఈశ్వర మాట్లాడుతూ... స్టార్ మీటర్లతో కొత్త భారం అన్ని రంగాల విద్యుత్ వినియోగదారులకి పెయిడ్ మీటర్లను బిగించి విద్యుత్తు పంపిణీ సంస్థను సిద్ధమయ్యాయి. రాష్ట్రంలో 1.90 కోట్ల మంది విద్యుత్ వినియోగదారులను ప్రస్తుతం ప్రభుత్వం పరిశ్రమలు వారి ప్రీపెయిడ్ మీటర్లు బిగిస్తున్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు రాజా, జయంతి, తదితరులు పాల్గొన్నారు.

## రవాణా శాఖ మంత్రిని సన్మానించిన మేదర సంఘం నాయకులు

**పలమనేరు మేజర్ న్యూస్:** శుక్రవారం ఉదయం చిత్తూరులో జరిగిన బీసీ భవనం ప్రారంభోత్సవం,మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి విచ్చేసిన మహారధులు రాష్ట్ర రవాణా శాఖ మంత్రివర్యులు మండపల్లి రామప్రసాద్ రెడ్డి,చిత్తూరు శాసనసభ్యులు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్,వన్నెకుల క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ సి ఆర్ రాజన్న, తుడా చైర్మన్ హేమలత,ఎమ్మెల్సీ దొరబాబు, చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్,బీసీ కార్పొరేషన్ ఈడీ శ్రీదేవి,పుంగనూరు టిడిపి ఇన్చార్జ్ చల్లా రామచంద్ర రెడ్డి, మాజీ జడ్పీ చైర్మన్ గీర్వాణి చంద్ర ప్రకాష్, బీసీ కుల నాయకులు టిడిపి నాయకులు, రాష్ట్ర బిసి మేదర సాధికార సమితి సభ్యుడు పూటుకోట వెంకటరమణ, తదితరులు పాల్గొని మంత్రికి ఘనంగా సన్మానించారు.





# శ్రీకాళహస్తిలో మైనార్టీలకు ఇఫ్తార్ విందు

**- ఎమ్మెల్యే వెంకట సుధీర్ రెడ్డి**

**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణంలో రంజాన్ మాసంను పురస్కరించుకుని శ్రీకాళహస్తి ఎస్వీ డిగ్రీ కళాశాల వద్ద ఉన్న ఈద్గాలో శ్రీకాళహస్తి ముస్లిం సోదరులకు ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి ఇఫ్తార్ విందు ఇచ్చారు. ముస్లిం సోదరులతో కలిసి దైవ ప్రార్థనలో పాల్గొన్నారు ,ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపి ముస్లిం మైనార్టీల అభివృద్ధికి ఎల్లవేళలా తన తండ్రి బొజ్జల గోపాలకృష్ణారెడ్డి బాట లోనే కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈద్గాలను అభివృద్ధి పరచామని రానున్న రోజుల్లో మసీదులను ఆధునికరించి ముస్లిం సోదరులకు ఆహ్లాదకరమైన వాతావరణంలో పవిత్ర ప్రార్థనలు చేసుకునేందుకు ప్రశాంతంగా ఉండేలా తీర్చిదిద్దుతామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈద్గా మరియు షాదీ (పెళ్లి మండపం) అభివృద్ధికి పది లక్షలు ఇచ్చిన శ్రీకాళహస్తి పైపులు కర్మాగారానికి కృతజ్ఞతలు తెలిపారు. 8



# ముస్లింల శాంతియుత నిరసన



**రొంపిచెర్ల మేజర్ న్యూస్:** ఆల్ ఇండియా ముస్లీం పర్సనల్ లా బోర్డు పిలుపు మేరకు వక్ఫ్ బోర్డ్ సవరణ బిల్లు- 2024 కు వ్యతిరేకంగా రొంపిచెర్ల మండలంలోని చిన్న మసీదులో ముస్లీం సోదరులు నల్ల బ్యాడ్జీలతో శాంతియుతంగా నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ముస్లీం సోదరులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం వక్ఫ్ బోర్డ్ సవరణ బిల్లును రద్దు చేయాలని కోరారు. వక్ఫ్ బోర్డ్ సవరణ బిల్లుతో ముస్లీం ల హక్కులకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని అన్నారు. వక్ఫ్ బోర్డు ఆస్తుల పరిరక్షణ కు బిల్లు ప్రమాదకరం అని తెలిపారు. వక్ఫ్ బోర్డ్ ఆస్తులు ముస్లీం సమాజానికి చెందినవని వాటి పై కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకోవడం సబబు కాదన్నారు. ఈ బిల్లుతో ముస్లీం మైనార్టీల హక్కులు హరించి పోతాయని ఆందోళన వ్యక్తం చేశారు. దీనికి గాను వక్ఫ్ బోర్డ్ సవరణ బిల్లును రద్దు చేయాలని కోరారు. రొంపిచెర్ల గ్రామపంచాయతీ లోని చిన్నమసీదు లో జుముఅతుల్ విదా రంజాన్ నెలలో చివరి శుక్రవారం రోజున మసీదులకు వచ్చిన ముస్లీం లు నమాజు అనంతరం నల్ల బ్యాడ్జీలు ధరించి శాంతియుతంగా నిరసన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చిన్న మసీదు ముత్తవల్లీలు, ఇమామ్ లు, మోజన్లు, ముస్లీం మత పెద్దలు, ముస్లీం సోదరులు, యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఎస్ఆర్ పురం మార్కెట్ కమిటీ చైర్మన్‌గా జయంతి

**ఎస్ఆర్ పురం మేజర్ న్యూస్:** ఎస్ఆర్ పురం మార్కెట్ కమిటీ చైర్మన్ గా జయంతి నామినేటెడ్ పదవి దక్కింది గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు గుండయ్య సతీమణి జయంతి కి నామినేటెడ్ పదవి రావడంతో గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ మహిళా నాయకులు కార్యకర్తలు ఎస్ఆర్ పురు మార్కెట్ కమిటీ చైర్మన్ జయంతి ని ఘనంగా సన్మానించి సత్కరించారు ఈ సందర్భంగా ఎస్ఆర్ పురం మార్కెట్ కమిటీ చైర్మన్ జయంతి మాట్లాడుతూ నాకు ఈ పదవి రావడానికి కృషి చేసిన ఎమ్మెల్యే డాక్టర్ థామస్ కు కృతజ్ఞతలు తెలిపారు.



# ముస్లింలకు ఇఫ్తార్ విందు ఇచ్చిన ఎమ్మెల్యే ఆరణి

**తిరుపతి బ్యూరో,మేజర్ న్యూస్:** తిరుపతి లో ముస్లింలకు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు శుక్రవారం సాయంత్రం ఇఫ్తార్ విందు ఇచ్చారు. ఆర్సీ రోడ్డులోని షాది మహల్ లో సాయంత్ర ప్రార్థనల అనంతరం ఇఫ్తార్ విందు జరిగింది. ముస్లిం సోదరులకు ముందస్తు రంజాన్ శు భాకాంక్షలను ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తెలిపారు. ముస్లీంలకు రంజాన్ ఎంతో పవిత్రమైనదని ఆయన చెప్పారు. అల్లా ఆశీస్సులు ముస్లీం సోదరుల తో పాటు నియోజకవర్గ ప్రజలందరిపై ఉండాలని ప్రార్థించినట్లు ఆయన తెలిపారు. ముస్లీం ల సంక్షేమానికి సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ లు కట్టుబడి ఉన్నట్లు ఆయన చెప్పారు. ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చేందుకు వారిరువు కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. చంద్రబాబు నాయుడు , పవన్ కళ్యాణ్ లు తొమ్మిది నెలల్లోనే రాష్ట్రాన్ని అభివృద్ధి బాట పట్టించారని నాలుగేళ్లలో రాష్ట్రం అన్ని రంగాల్లో ముందంజలో నిలుస్తుందని ఆయన చెప్పారు. కుల, మతాలకు అతీతంగా ప్రజలు మెలగాలని ఆయన కోరారు. గత ఎన్నికల్లో ముస్లిం లు ఎన్డీఏ కూటమికి అండగా నిలిచి తాను భారీ మెజార్టీతో గెలవ డానికి సహకరించారని ఆయన గుర్తు చేసుకున్నారు. ముస్లీం లకు ఏ చిన్న సమస్య వచ్చినా నేను అండగా ఉంటానని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ఆర్సీ మునికృష్ణ, కార్పొరే టర్లు ఎస్ కే బాబు, నరసింహా ఆచ్చారి, అన్నా అనితా యాదవ్, వరి కుంట్ల నారాయణ, మహబూబ్ బాషా, నసీరుద్దీన్ , అర్షద్ , నిజాం, జనసేన నగర అధ్యక్షులు రాజా రెడ్డి, నైనార్ శ్రీనివాసులు, ఆర్కాట్ కృష్ణ ప్రసాద్, జీవకోన సుధా, కే ఎంకే లోకేష్, ఊస మాధవరావు, రాజేష్ యాదవ్, సంతాదేవి, శిరీష, రాధా తదితరులు పాల్గొన్నారు.







# సర్వ దేవతా ప్రార్థనా శ్లోకాలు"పాకెట్ సైజ్ పుస్తకావిష్కరణ

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్ :** స్థానిక శ్రీ వెంకటేశ్వర వేదిక్ యూనివర్సిటీలో "సర్వ దేవతా ప్రార్థనా శ్లోకాలు" అనే పాకెట్ సైజు పుస్తకావిష్కరణ శుక్రవారం జరిగింది. ఈ పుస్తకాన్ని రెడ్ శాండర్స్ టాస్క్ ఫోర్స్ డీఎస్పీ జి.బాలిరెడ్డి సంకలనం గావించారు.ఈ కార్యక్రమంలో వేదిక్ యూనివర్సిటీ వైస్ చాన్స్ లర్ ఆచార్య రాణి సదాశివ మూర్తి,స్విమ్స్ డైరెక్టర్/వీసీ డాక్టర్ ఆర్వీ కుమార్,జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ ఆచార్య జీఎస్ఆర్. కృష్ణమూర్తి,,ఆర్ఎస్ఏఎస్టీఫ్ ఎస్పీ పీ. శ్రీనివాస్,టీటీడీ అధికారి డాక్టర్ ఆకెళ్ల విభీషణ శర్మ పాల్గొన్నారు.ఈ సందర్భంగా "సర్వ దేవతా ప్రార్థనా శ్లోకాలు" అనే పుస్తకాన్ని సంకలనం చేసిన డీఎస్పీ బాలిరెడ్డిని అభినందించారు.ఈ పుస్తకం అందరికీ అందుబాటులో ఉండాలని ఆకాంక్షించారు.



# ఘనంగా దళిత నేత పులి మస్తాన్ వర్ధంతి

**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తిలో అంబేద్కర్ సర్కిల్ వద్ద దళిత నాయకుడు కీ.శే. పులి మస్తాన్ 9వ వర్ధంతి సందర్భంగా ఆయన కుమారుడు పులి శ్రీకాంత్ దంపతులకు ఏర్పాటు అన్నదానం కార్యక్రమంలో శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ముందుగా పులి మస్తాన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అన్నదాన%శీ% కార్యక్రమాన్ని నిర్వహించారు.





# మునీంద్రకు శ్రద్ధాంజలి

**శ్రీకాళహస్తి అర్బన్ మేజర్ న్యూస్ :** శ్రీకాళహస్తి పట్టణం, కొండమిట్టకు పనపాకం మునీంద్ర బాబు శివైక్యం చెందారు. వారి పార్థివ దేహానికి మాజీ శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి, శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు కుటుంబానికి ప్రగాఢ సంతాపం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉత్తరాజి శరవణ కుమార్, పట్టణ యువత అధ్యక్షుడు సురావారి సురేష్ ,కంట ఉదయ్ కుమార్, మున్న రాయల్, బుల్లెట్ జయ శ్యామ్ రాయల్ , పెరుమాళ్, ఆశ కిరణ్, జీవీకే రెడ్డి తదితరులు పాల్గొన్నారు.